17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 28 ఆగస్టు 2024 | పేజీలు 9

# నేడు తిరుమలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఆస్థానం, ఉట్లోత్సవ వేడుకలు



**తిరుమల, మేజర్‌న్యూస్ :** తిరుమలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు టీటీడీ అధికారులు. బుధవారం శ్రీవారి ఆలయంలో ఉట్లోత్సవ వేడుకలకు టీటీడీ ఏర్పాట్లు పూర్తి చేసింది. గోగర్భం డ్యామ్ చెంత వెలసి యున్న ఉద్యానవనంలో కాళీయమర్ధనుడు అయిన శ్రీకృష్ణుడుకి ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పంచాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. తరువాత ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. పాలు, పెరుగు, నెయ్యి, తేనె, కొబ్బరినీళ్ళ, పసుపు, కుంకుమ, చందనం, పంచామృతాభిషేకాలు చేశారు.

# గంజాయి మొక్కలు స్వాధీనం

- వి.కోటలో గంజాయి పెంపకం
- నిందితుడు అరెస్ట్



**వి.కోట, మేజర్‌న్యూస్ :** వి.కోట మండలంలో గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్న సంఘ టన మంగళవారం చోటు చేసుకుంది. స్థాని కుల కథనం మేరకు కరిపల్లి గ్రామానికి చెంది న ఆనందప్ప బీన్స్ తోటలో గంజాయి మొక్క లను పెంచాడు. రామకుప్పం మండలం తండా కు చెందిన ఇద్దరు వ్యక్తులు తేనె, ఇతర మూలి కల కోసం ఆనందప్ప పొలాల వద్ద గాలించాడు. ఈ క్రమంలో గంజాయి మొక్క కంట పడింది. ఎలాగైనా దొంగలించాలని పథకం

మిగతా 2లో

### విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై..

# జాగ్రత్తలు పాటించండి

- రాత్రి వేళల్లో విద్యార్థుల భద్రతపై తగు చర్యలు చేపట్టండి
- వసతి గృహాలలో పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

వివరాలు 2లో



### గూగుల్ తల్లి.. కండరాల నొప్పికి..

# మాత్ర చెప్పగలవా..!

- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అరకొర వైద్యం
- చిన్న రోగానికి సైతం పెద్ద ఆసుపత్రులకు సిఫార్సు
- ప్రశ్నించిన రోగులపై దుర్భాషలు




**చిత్తూరుబ్యూరో మేజర్‌న్యూస్ :** 100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు అరకొరగా అందుతున్నాయి. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వం అపోలో వైద్య కళాశాలకు లీజుకు ఇవ్వడంతో ఇక్కడ ప్రభుత్వం తరపున అందుతున్న వైద్య సేవలు చతికిలాపడ్డాయి. సరైన వైద్యులు లేక తెలిసి తెలియని కొంతమంది జూనియర్ వైద్యులతో అందిస్తున్న వైద్య సేవలు నామమాత్రంగా ఉండడంతో ఇలా ప్రభుత్వా ఆసుపత్రికి రావాలంటేనే రోగులు భయపడిపోతున్నారు. ఏమాత్రం అనుభవం లేని కొంతమంది జుడాలు అత్యంత అవసర పరిస్థితులలో ఆసుపత్రికి వచ్చే రోగులను పరీక్షించి కేవలం గూగుల్ మ్యాప్ ల ద్వారా మందులను తెలుసుకొని ప్రథమ చికిత్స అందించి ఇతర ఆసుపత్రులకు సిఫార్సు చేస్తున్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఇటు తమిళనాడు అటు కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉండటంతో చిత్తూరు చుట్టుపక్కల మండలాల నుండి ప్రభుత్వా ఆసుపత్రికి నిరంతరం వందలాదిమంది రోగులు తమ రోగాలను నయం చేసుకోవడం కోసం వస్తూ ఉంటారు. అంతేకాకుండా చిత్తూరు పరిసర ప్రాంతాలలో జరిగే ప్రమాదాలకు సంబంధించి అత్యవసర చికిత్స సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండడంతో నిత్యం ఈ ఆసుపత్రి రోగులతో కిటకిటలాడేది. ఈ ఆసుపత్రి పై పూర్తిగా ప్రభుత్వం ఆధిపత్యం ఉండడంతో అన్ని విభాగాలకు చెందిన వైద్యులు అందుబాటులో ఉండేవారు. అయితే ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వం అపోలో వైద్య కళాశాలకు లీజుకి ఇవ్వడంతో అప్పటినుండి ఈ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన వైద్య సేవలు సక్రమంగా అందలేక సామాన్య ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసిన పరిస్థితి నెలకొనడంతో ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు కుంటూ పడ్డాయి. విదిలేని పరిస్థితిలో అత్యవసర సేవల కోసం వచ్చే రోగులకు ప్రభుత్వం తరఫున ఇద్దరూ ముగ్గురూ వైద్యులు ఉన్న వైద్యుల కొరత ఉండడంతో ఆ వైద్య కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్న జూనియర్ డాక్టర్ల ద్వారా చికిత్సను అందుకోవాల్సిన పరిస్థితి నెలకొంది అంతే కాకుండా విద్యను అభ్యసిస్తున్న ఆ జూనియర్ డాక్టర్లు ఏ రోగానికి ఎలాంటి చికిత్సను అందించాలో తెలియక కొన్ని సందర్భాలలో సాంకేతిక పరిజ్ఞానం కలిగినటువంటి గూగుల్, యూట్యూబ్‌లను కూడా ఆశ్రయిస్తున్నారు అని అక్కడ చికిత్స పొందేందుకు వస్తున్నా రోగులు చెబుతున్నారు. ఒకవేళ రోగికి కొంత త్రివరమైన అనారోగ్యం ఏర్పడితే వారు ఆ రోగానికి సంబంధించి చికిత్సను అందించలేక పరిస్థితి విషమించిందని అందుకు సంబంధించిన వసతులు ఈ ఆసుపత్రిలో లేదని తక్షణం కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లిపోండని సిఫార్సులు కూడా చేసిన సంఘటనలు కోకొల్లలు గా నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఒకవేళ రోగి తమకు ఆర్థిక స్తోమత లేదు తమకు ఇక్కడే చికిత్స అందించాలని ప్రశ్నిస్తే ఇక ఆరోగుల పట్ల ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు సిబ్బంది దుర్భాషలాడమే కాకుండా

మిగతా 2లో



# విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లు

- ఫిల్టర్ వాటర్ పేరిట విచ్చలవిడిగా దందా
- బీఐఎస్ ప్రమాణాలు ఉన్నట్లు !.. లేనట్ల !
- అపరిశుభ్ర వాతావరణంలో కొనసాగుతున్న ప్లాంట్లు
- ప్రమాదకర బ్యాక్టీరియా, ఫంగస్, వైరస్‌కు నిలయాలు
- వానాకాలంలో డయేరియా, విష జ్వరాలు విజృంభించే ప్రమాదం

**ఓజిలి, మేజర్‌న్యూస్ :** పీల్చే గాలి తర్వాత మనిషికి అత్యంత ముఖ్యమైనది తాగునీరు. ఒకప్పుడంటే కొళాయి నీరో, తాగునీటి బావి నీరో తాగేవారు. కాలానుగుణంగా ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చింది. ఫలితంగా ఇప్పుడు నగరం నుంచి మొదలు మారమూల గ్రామం వరకు అందరూ మినరల్ వాటరే తాగుతున్నారు. డిమాండ్ నానాటికీ పెరుగుతుండటంతో ఓజిలి మండలంలో తాగునీటి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. పెట్టుబడి తక్కువ, రాబడి ఎక్కువ ఉండటంతో వ్యాపారులు జనరల్ వాటర్, ప్యూరిఫైడ్ వాటర్‌నే మినరల్ వాటర్‌గా పేర్లు మార్చి వాటర్ క్యాన్ రూ.20పై ధరకు విక్రయిస్తున్నారు. సాధారణ నీళ్లల్లో రసాయనాలు కలిపి మినరల్‌వాటర్‌గా అమ్ముతున్నట్టు ఆరోపణలున్నాయి. ఎఫ్ఎస్ఎస్ఐ లైసెన్స్‌లు లేకుండానే ప్యూరిఫైడ్ పేరుతో అమ్మకాలు జరుపుతుండటం విస్మయం కలిగిస్తోంది. మినరల్ వాటర్కు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో గల్లీకి ఒక ప్లాంట్ ఏర్పాటు చేసి పోటాపోటీగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇక నీటి సరఫరాలోనూ దోపిడీ కనిపిస్తోంది ప్రజల తాగునీటి అవసరాలు ఆసరా చేసుకున్నారు. ఆ వ్యాపారులు. నీరున్న ప్రాంతం.. రవాణాకు అనువుగా ఉండే ప్రదేశంలో గది అద్దెకు తీసుకుని బోరేసుకుంటారు. మూడు ఆటోలు, వంద క్యాన్లు కొనుగోలు చేసి. నలుగురు మనుషులను వర్కర్లుగా పెట్టుకుంటారు. ఉదయం లేచింది మొదలు పొద్దుపోయే వరకు మోటారుతో క్యాన్లలో నీటిని నింపుతూ.. ఇంటింటికి తిరుగుతూ అమ్ముతుంటారు.

మిగతా 2లో

8లో
వినాయక చవితి రోజు రికార్డు డ్యాన్సులు నిషేధం

జోరుగా మైనర్లకు మద్యం అమ్మకాలు..
4లో



# విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై జాగ్రత్తలు పాటించండి

**- రాత్రి వేళల్లో వసతి గృహాలలో భద్రతపై తగు చర్యలు చేపట్టండి**

**- వసతి గృహాలలో పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించండి - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**





**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పేద పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం పై నమ్మకంతో వారి పిల్లలను వసతి గృహాల సంరక్షణలో ఉంచడం జరుగుతుందని అలాంటి పిల్లల చదువు, ఆరోగ్యం పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, బిసి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ, వసతి గృహాల జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్స్, అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ లతో వసతి గృహాల నిర్వహణ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం పై నమ్మకంతో వసతి గృహాల సంరక్షణలో వారి పిల్లలను ఉంచడం జరుగుతుందని అలాంటి పిల్లల చదువు, ఆరోగ్యం పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మరింత బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ప్రతి నెలా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, పి హెచ్ సి పరిధిలోని బాలికలు వసతి గృహాలను మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు తరచుగా పరిశీలించి బాలికలకు అవసరమైన వైద్య సేవలు అందించి వారి సందేహాలను నివృత్తి చేయాలని ఆ దిశగా వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరుని అందించేలా తాగునీటి ట్యాంకర్లను పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకొని శుభ్రం చేయించాలన్నారు. వసతి గృహాల వద్ద రాత్రి వేళల్లో భద్రతకు సంబంధించి రెసిడెన్షియల్ హాస్టల్స్ లో ప్రతిరోజు రాత్రి ఇద్దరు టీచర్లు ఉండడం జరుగుతుందని గురుకుల పాఠశాలల అధికారి కలెక్టర్ కు వివరించారు. బీసీ వసతి గృహాలకు సంబంధించి సంబంధిత వార్డెన్లు రాత్రి 9:30 వరకు వసతి గృహంలోనే ఉండడం జరుగుతుందని బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కలెక్టర్ కి వివరించారు..వసతి గృహాలలో పిల్లల భద్రతకు సంబంధించి నిర్లక్ష్యానికి తావివ్వరాదని అన్ని వసతి గృహాలలో వార్డెన్ లు రాత్రిపూట ఎంతవరకు ఉన్నది నిర్ధారించేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. వార్డెన్ లతో పాటు అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు విధిగా వారానికి నాలుగు హాస్టల్స్ ను తనిఖీ చేసి నెలలో 12 హాస్టల్స్ విధిగా పరిశీలించాలన్నారు. పరిశీలనలో భాగంగా రిజిస్టర్ల నిర్వహణ, విద్యార్థుల వైద్య పరీక్షలు చేస్తున్నది లేనిది నిర్ధారించుకోవాలని, బాలికల వసతి గృహాలలో బాలికల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవాలని, వసతి గృహాలలో గతంలో ఉన్న పిల్లలు డ్రాప్ అయినట్లయితే అందుకు గల కారణాలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. వసతి గృహాల కు నిర్వహణ, సంబంధిత అంశాలకు సంబంధించి అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ల దృష్టికి వచ్చినట్లయితే జిల్లా అధికారికి సమాచారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో భాగంగా వసతి గృహాల నిర్వహణలో ప్రొవిజన్స్ అన్ని టెండర్ల మేరకు వసతిగృహాలకు అందడం జరుగుతుందని, కూరగాయలు, కోడిగుడ్లు, పాలు తదితర వస్తువులను వసతి గృహాలను బట్టి కొన్ని టెండర్ల ద్వారా కొన్ని వార్డెన్ల లు తీసుకురావడం జరుగుతుందని కలెక్టర్ కు వివరించారు. రామకుప్పం మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎత్తులో నిర్మించడం, సరైన రోడ్డు సౌకర్యం లేని కారణంగా ప్రొవిజన్స్, గ్యాస్‌ను తీసుకొని వచ్చేందుకు చాలా అసౌకర్యంగా ఉండదని వెండార్స్ తెలుపుతున్నారని ప్రిన్సిపాల్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా రోడ్డు సౌకర్యం నిమిత్తం సిసి రోడ్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిత్తూరులో 250 మంది ఉండే బాలికల వసతి గృహానికి బోరు కలదని, పైపులైను సౌకర్యం కల్పించి నీటి ఎద్దడిని తీర్చాలని వార్డెన్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఈ అంశానికి సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టేలా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సాంఘీక సంక్షేమ శాఖ కింద 41 ప్రీ మెట్రిక్, 16 పోస్ట్ మెట్రిక్ ఉన్న హాస్టళ్లలో 3,199 విద్యార్థులు, బిసి వెల్ఫేర్ శాఖ కింద 25 ప్రీ మెట్రిక్, 13 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 2,381, గిరిజన సంశక్షేమ శాఖ కింద ఒక ప్రీ మెట్రిక్, 2 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 221 విద్యార్థులు కలరని జిల్లా సాంఘిక సంక్షేమాధికారి కలెక్టర్ కు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల డిసిటిఓ పద్మజ, బీసీ, ట్రైబల్, మైనారిటీ వెల్ఫేర్ అధికారులు రబ్బానీ భాష, మూర్తి, చిన్నారెడ్డి సంబంధిత అధికారులు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## కండరాల నొప్పికి మాత్ర చెప్పగలవా!

(మొదటిపేజీ తరువాయి...)

కొన్ని సందర్భాల్లో చెయ్యి చేసుకున్న సంఘటనలు ఉన్నాయని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దొరుకుతున్న మందులు అరకొర గానే ఉన్నాయి కనీసం జ్వరాని కోసం వస్తే అందుకు సంబంధించి ఇంజక్షన్లు వేసేందుకు నీడిల్స్ కూడా కొరతగా ఉండడంతో మెడికల్ షాపులలో తీసుకొని రావాలని సిఫార్సులు చేస్తున్నారని కూడా కొంతమంది రోగులు ఆరోపిస్తున్నారు. ఇక మాత్రుల పరిస్థితి వస్తే ఇక్కడ ఎప్పుడు 100 సంవత్సరాలుగా ఇస్తున్న మాత్రలు తప్ప అత్యంత ఖరీదైన మాత్రలు మందులు ఇక్కడ ఏ మాత్రం రోగులకు అందించడం లేదని అలాంటి మందులను బయట ప్రాంతాల్లో కొనుక్కోవాల్సిందే. అంతేకాకుండా ఆసుపత్రి కార్పొరేట్ మెడికల్ వైద్య కళాశాలకు లీజుకు ఇచ్చిన ఇందులో ప్రభుత్వ అజమాయిసీ కూడా ఉండడంతో వీరుపోతే వారు వారు పోతే వీరు అన్నచందాన రోగులకు అరా కొర వైద్యం అందుతోంది. అంతేకాకుండా ఆసుపత్రి భవనాల నుండి పరిసర ప్రాంతాలు గతంలో ఒకలాగా ఉన్న ప్రస్తుతం అక్కడక్కడ అపరిశుభ్రంగా మారింది. వైద్యులు వైద్య సేవలు ఈ ఆసుపత్రిలో ఇలా ఉంటే అక్కడ విధులు నిర్వహిస్తున్న కొంతమంది సెక్యూరిటీ గార్డులు రోగుల పట్ల ఏమాత్రం సఖ్యతగా మెలగకుండా చిన్న చిన్న విషయాలకు సైతం రోగులను దుర్భాషలాడుతూ రోగులను చూసేందుకు వచ్చే అటెండర్ల పట్ల దుసురుగా ప్రవర్తిస్తూ నా నా ఇబ్బందులకు గురి చేస్తున్నార ఆరోపణలు కూడా ఉన్నాయి.

## గంజాయి చెట్ల స్వాధీనం

(మొదటిపేజీ తరువాయి...)



వేశారు. సోమవారం రాత్రి గంజాయి చెట్లను కోసు కొని హుడాయించారు. రైతుల కంట పడ్డాడు. వారు వెంబడించారు. ఒక్కరు తప్పిం చు కున్నారు మరో వ్యక్తి పట్టుబడ్డాడు. పట్టుకుని పోలీసులకు అప్పచె ప్పారు. విచారించగా దొంగలించినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. పోలీసులు బీన్స్ తోట వద్ద పరిశీలిం చగా సుమారు 20 గంజాయి మొక్కలు పెంచినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్

(మొదటిపేజీ తరువాయి...)

డబ్బులు పెట్టి కొంటున్నాం కదా. మినరల్ వాటరే తాగుతున్నాం అనుకుంటారు. కానీ.. అవన్నీ జనరల్ వాటర్ అనే విషయం సామాన్య ప్రజలకు తెలియదు.ఫిల్టర్ వాటర్ ప్లాంట్. ఓజిలి మండలాలలో ఉన్న ప్లాంట్‌లో చుట్టూ చెత్తాచెదారం, దుమ్ము ధూళి.నీటి ట్యాంకుల పక్కనే పారుతున్న మురుగునీరు.. కనీస పరిశుభ్రత కూడా లేని ఇక్కడి నీళ్లు తాగితే. ఏ రోగాలు వస్తాయో తెలియని దుస్థితి. నిజానికి మనం కలుషితాలు ఉండవని, ఆరోగ్యం కోసమని వాటర్ ప్లాంట్లలో నీళ్లను కొనుక్కుని మరీ తాగుతున్నాం. కానీ ఇలాంటి చోట్ల నుంచి డబ్బులు ఇచ్చి మరీ అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం.

**-వాటర్ ప్లాంట్ల అపరిశుభ్రతపై 'సూర్య నేటి దినపత్రిక' పరిశీలన నిర్వహించింది.**

**- ఇందులో వెల్లడైన అంశాలతో ప్రత్యేక కథనం..**

ఓజిలి మండలాలలోని గల్లీకొకటిగా పుట్టగొడుగుల్లా అనుమతి లేని ఎన్నో వాటర్ ప్లాంట్ ఉన్నాయి. వాటర్ ఫిల్టర్‌ప్లాంట్లు జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. అపరిశుభ్ర పరిసరాలు.. ప్రమా ణాల ప్రకారం శు ద్ధి చేయని నీళ్లతో జనం రోగాల పాలవుతున్న పరిస్థితి నెలకొంది.

**-క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇలా.. :** ఓజిలి వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అనుమతులు లేకుండా, అపరిశుభ్ర వాతావరణంలోనే చాలా ప్లాంట్లు కొనసాగుతున్నాయి. చాలా చోట్ల నీటి బబుల్స్ (క్యాన్ల)ను పైపైనే శు భ్రం చేస్తున్నారు. చాలా వాటర్ ప్లాంట్లు అపరిశుభ్ర పరిస్థితుల్లోనే ఉన్నాయి. ఇరుకు గదులు, పాత షెడ్లలో కొనసాగుతున్నాయి. వాటిలో నీటి సంపులు, గుంతలు మురికి నీటితో నిండి ఉండగా.. పక్కనే వాటర్ నింపుతున్నారు. ట్యాంకుల చుట్టూ వ్యర్థాలు, దుమ్ము, ధూళి నిండి ఉంటున్నాయి. కొన్ని ప్రాంతాల్లో విస్తృతంగా వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. ట్యాంకులు, నీటిని సరఫరా చేసే క్యాన్లు మురికిపట్టి కనిపిస్తున్నాయి. వాటితో అలాగే నీళ్లను సరఫరా చేస్తున్నారు

**-అపరిశుభ్రంగా ఉన్న వాటర్ ప్లాంట్ -బాధ్యత వహించేవారేరీ? :** వాటర్ ప్లాంట్లలో పరిశుభ్రత ఉండేలా, వాటి యజమానులు తప్పుడు విధానాలకు పాల్పడకుండా ఉండేలా కట్టడి చేసే విషయంలో ప్రభుత్వ శాఖలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కానీ వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసే అధికారాలను అటు వెళ్లిన పాప నా పోలేదు. వాటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కొన్ని ప్రాంతాల్లో వాటర్ ప్లాంట్. ఆరు బయటే నీటి ట్యాంకులు, వాటి పక్కనే చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు నిల్వ నీటితో చిత్తడిగా ఉండటంతో నీళ్లు కలుషితమయ్యే ప్రమాదం ఎక్కువ. ఆ నీటిని తాగితే జనం రోగాల పాలుగాక తప్పదన్న ఆందోళన కనిపిస్తోంది.

**-సరిగా శుభ్రం చేయని బబుల్స్‌లో నీళ్లను నింపుతున్న నిర్వాహకులు**

ఇష్టారాజ్యంగా వాటర్ ప్లాంట్ల ఓజిలి మండల పరిధిలోని జనాభా పెరిగినకొద్దీ మంచి నీటి కోసం భారీగా డిమాండ్ వస్తోంది. ముఖ్యంగా పది, ఇరవై రూపాయలకే 20 లీటర్లు ఇస్తుండటంతో ఫిల్టర్ వాటర్‌ను కొనుగోలు చేసేవారి సంఖ్య బాగా పెరిగింది. దీన్ని ఆసరాగా చేసుకుని ఎక్కడ పడితే అక్కడ వందలాది గా గా వాటర్ ప్లాంట్లు వెలిశాయి. బీఐఎస్ నిబంధనల ప్రకారం.. వాటర్ ప్లాంట్లలో నీటి టెస్టింగ్ ల్యాబ్ ఉండాలి. శుద్ధి చేసిన నీటి గాఢత (పీహెచ్), కరిగిన ఘన పదార్థాలు (టీడీఎస్), ఆవశ్యక మూలకాలు, ఇతర అంశాలను పరీక్షించి నమోదు చేసేందుకు బయో కెమిస్ట్ సదరు ప్లాంట్‌లో పనిచేయాలి. కానీ వాటర్ ప్లాంట్లలో ఎక్కడా ల్యాబ్‌లు, బయోకెమిస్టులు ఉన్న దాఖాలాలే లేవు. పరిసరాలు పరిశుభ్రత లేకపోవడం, ట్యాంకులు, పైపులు, ఇతర సామగ్రిని సరిగా శుభ్రం చేయకపోవడంతో ఈ.కొలి, కొలిఫాం వంటి హానికారక బ్యాక్టీరియా, ఫంగస్‌లు వృద్ధి చెందుతున్నాయి.

**-పోటాపోటీ వ్యాపారం...**

మినరల్ వాటర్కు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో గల్లీకి ఒక ప్లాంట్ ఏర్పాటు చేసి పోటాపోటీగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇక నీటి సరఫరాలోనూ దోపిడీ కనిపిస్తోంది. ప్లాంట్కు వెళ్లి తీసుకుంటే 20 లీటర్ల క్యాన్కు రూ.20వసూలు చేస్తున్నారు. అదే 20 లీటర్ల క్యానన్ను డోర్ డెలివరీ చేయాలంటే రూ. 30 చెల్లించాలి. ప్రస్తుతం వేసవికాలం కావడంతో కూల్ వాటర్ క్యాన్లకు కూడా గిరాకీ ఎక్కువగానే ఉంటోంది. ఒక్కో క్యాన్ రూ.45 వరకు విక్రయిస్తున్నారు. అయితే దీనికి నిర్ణీతమైన ధరలు లేకపోవడంతో ఓజిలి మండలం లోని పలు గ్రామాల్లో ఒక్కో ప్లాంట్ వారు ఒక్కోరకంగా వసూలు చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి యనమతులేని వాటర్ ప్లాంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని,ప్రాథమిక వైద్యశాల పై పాళ్యం నందు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం ఉచిత కంటి శిబిరంను నిర్వచించారు. ఈ ఉచిత కంటి శిబిరమునకు సుమారు 550 మందికిపైగా కంటి సమస్యలు ఉన్నవారు ఈ శిబిరంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్పిత డిపిఎమ్ఓ,డాక్టర్ సుభాష్ రాజ్, డాక్టర్ జస్వం త్, డాక్టర్ సంతోష్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రెండవ రోజు అభిషేక పూజలు



**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మాధవ నగర్ సమీపంలో గల ద్రౌపతి సమేత శ్రీ కృష్ణ కేశవానంద స్వామి దేవస్థానం నందు శ్రీకృష్ణ జయంతి సందర్భంగా రెండవ రోజు అభిషేక పూజలు దండువారి పల్లి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి తిమోజిపల్లికి చెందిన కిషోర్ కుమార్ రెడ్డికుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారు అభిషేక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కురప్పల్లి నరసింహనాయుడు, సురేష్ రెడ్డి, సుబ్బారెడ్డి, బాబురెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాశింను కలిసిన తొట్టంబేడు టీడీపీ మండలా అధ్యక్షులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు గూడూరు అశోక్ నగర్ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌ని కలిసి దుశ్యాలువాలతో సన్మానించడం జరిగింది. గతంలో నెల్లూరు విఆర్‌లా కాలేజీలో ఎల్.ఎల్.బి చదివే రోజుల్లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలో లా చదువుతున్నప్పుడు, మున్సిపల్ ఛైర్మన్ టికెట్ రావడం తెలుగుదేశం హయాంలో గెలుపొందారు. మళ్లీ చంద్రబాబు నాయుడు సహకారంతో ప్రముఖ



పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్, మాజీ పెంచలకోన దేవాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ తానంకి నానాజీ, సహకారంతో ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు రూరల్ పార్టీ అధ్యక్షులు వెంకటరామరాజు, కిసాన్ మోర్చ నాయకుడు గాలి ప్రకాష్ నాయుడు, తొట్టంబేడు బిజెపి మండల అధ్యక్షులు వేడాం కృష్ణయ్య, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు యన్నం విజయ్ భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే ముప్పు తప్పదు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్రస్తుత కాలంలో మనిషి పని భారంతో యాంత్రి కుడుల మారి ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని తద్వారా కుటుంబాన్ని ఇబ్బందులు పాలు చేస్తున్నారని, ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహిస్తే ముప్పు తప్పదని రాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.నాగరాజు తెలిపారు. రాష్ట్రీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం ఆదేశాలతో రాస్ మహిళ పొదుపు సంఘాల ఆధ్వర్యంలో టాటా ట్రస్ట్ సహకారంతో జేఎల్ కాలనీ క్లస్టర్లో మహిళలకు మంగళవారం రాస్ నిలయంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ పిఆర్ఓ హేమంత్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారి తర్వాత మనిషికి గుండె జబ్బులు అధికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ మహమ్మారిని ఆదిలోనే గుర్తించకపోతే ఎన్నో అనారోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తుందన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో 150 మంది మహిళలకు రక్త పోటు, మధుమేహం, హెపటైటిస్ బి అండ్ సి, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లకు సంబంధించి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది ఎల్ బాలాజీ, మాధవి, నాగేశ్వర, క్లస్టర్ లీడర్లు సరళమ్మ, దీప పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో క్లీన్ ఆంధ్ర-గ్రీన్ ఆంధ్ర



**గూడూరు, మేజర్ న్యూస్:** పవన్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జనసేన పార్టీ కార్యాలయం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని, జనసేన కేంద్ర కార్యాలయం సూచనల మేరకు పలు సేవాకార్యక్రమాలను చేపడుతున్నామని అందులో భాగంగా మండల నాయకులకు నేరేడు, వేప, రావి మొక్కలు పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని కోరారు. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఉచితంగా మొక్కలు అందుబాటులో ఉంచడం జరిగిందని,మొక్కలు కావలసిన జనసేన నాయకులు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓసి మోహన్, నాయకులు మనోజ్ కుమార్, మహేష్, కార్తీక్, సాయి, తిరుపాల్ సుమన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొగిలి ఘాట్ ప్రమాద ఘటనలో 14 మందికి గాయాలు



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని మొగిలి ఘాటు వద్ద ఈచర్ వాహనం, సుమో ఢీకొని 14 మందికి గాయాలు తగిలాయి.అనంతపురం నుండి కాణిపాకం వినాయక స్వామి దేవస్థానానికి దర్శనానికి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సుమోను ఈచర్ వాహనం వెనుక వైపు నుండి ఢీకొట్టడంతో 14 మందికి స్వల్ప గాయాలయ్యాయి. తాము అనంతపురం నుండి సోమవారం రాత్రి 11 గంటలకు బయలుదేరినట్లు క్షతగాత్రులు తెలిపారు.హుటాహుటిన బంగారుపాళ్యం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని బంగారు పాల్యం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.బంగారుపాళ్యం పోలీసుల విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** మంగళవారం జరిగిన జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు న్యాయవాదులు పోలీసులు వారితో జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ ఎం లిఖిత సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పట్టాదారు పాసుబుక్కులు, చెక్ బౌన్స్ కేసులుఅలాగే సివిల్ కేసులకు సంబంధించిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని న్యాయవాదులను కోరారు. రాజీమార్గమే రాజమార్గము అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేసుకుంటే అప్పిలకు వెళ్లే అవకాశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై స్వర్ణ తేజ, బార్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి,పరమశివప్ప,కృష్ణమూర్తి, ఏజీపీ సయ్యద్ ఇస్మాయిల్,రెడ్డప్ప,ఆంజనేయులు, ఇర్షాద్ అలీ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వోల మండల అధ్యక్షుడిగా పి రాజేంద్రయ్య



**పెనుమూరు, మేజర్ న్యూస్:** గ్రామ రెవెన్యూ అధికారుల (వీఆర్వో) సంఘ సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక రెవెన్యూ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు కోదండన్ అధ్యక్షతన జరిగింది. మండలంలో వీఆర్వో సంఘ అధ్యక్షుడుగా పి రాజేంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్ ,వినాయకుడు, కే సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శిగా వీ రాణి, మంజుల ,సుబ్బయ్య, సంయుక్త కార్యదర్శులుగా వీఆర్వోలు పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోదండన్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో వీఆర్వోలు పాలుపంచుకోవాలని కోరారు.

## పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేయండి



**గూడూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరు పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అర్బన్ పార్టీ అధ్యక్షులు బాల కృష్ణ నాయుడు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం పై నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు మాట్లాడుతూ అర్బన్ మండలంలో కొత్త సభ్యత్వ నమోదు ను సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి అక్టోబర్ 15 తేదీ వరకు ప్రతిభూతుకు 200 మంది తక్కువ లేకుండా చేయాలన్నారు. గూడూరు అర్బన్ మండలంలో 19 శక్తి కేంద్రాలు, 86 బూతులు ఉన్నాయి. 86 బూతులలో ప్రతి బూతుకు 200 లెక్కన 17200 సభ్యత్వాలుకి తగ్గకుండా చేయాలన్నారు. ఈ సందర్భంగా బాలకిష్ర్ సుభాషిణిలు పార్టీలో చేరడంతో మరింత ఉత్సాహంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి బిందు మహేశ్వర్ రెడ్డి బిజెపి యువ నాయకుడు కే దయాకర్, గూడూరు నియోజకవర్గ కో కన్వీనర్ కే నరేంద్ర , ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసులు, ఈరి బోయిన వెంకటేశ్వర్లు రిటైర్ బ్యాంకు మేనేజర్ , బిజెపి నాయకులు నరసప్ప,నగర ఉపాధ్యక్షులు. ఐ సురేష్ బాబు, జీవీ నాయుడు, డాక్టర్ మహేష్, దాసరి వెంకటేశ్వర్లు, యువ బిజెపి నాయకులు మధిర సునీల్, తూపిలి రమేష్,ఓబీసీ నగర అధ్యక్షులు కటికాల సురేష్, అధ్యక్షులు రావుల శ్రీనివాసులు గౌడ్, అట్ల దిలీప్ కుమార్, ధనంజయ,భవాని,పద్మా చౌదరి, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో ఉట్లో ఉత్సవం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉదయం సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి, తోమాల, కొలువు ,అర్చన, మొదటి గంట, సర్వదర్శనం, ఉత్సవర్లకు పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన స్నపన తిరుమంజను నిర్వహించారు. శుద్ధి రెండవ గంట సర్వదర్శనం, సాయంత్రం ఆలయ వద్ద శుద్ధి, ఆస్థానం, సర్వదర్శనం ఉత్సవర్ల సమర్పణ, గోవుల పూజా కార్యక్రమాన్ని వైభవంగా వేద పండితులు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద కార్వేటి వంశానికి చెందిన వారు ఉట్లో ఉత్సవాన్ని నిర్వహించారు. అతనికి ఆలయం వారి కుటుంబ సభ్యులకి తీర్థప్రసాదాలు అందజేశారు . అనంతరం ఉత్సవం మూర్తులు తిరుచి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు ఆలయం వద్ద చిన్నారులు కృష్ణుని వేషధారణలో ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. ఊరేగింపు అనంతరం స్వామి వారికి ఏకాంత సేవ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్థసార థి, సూపరెంటెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్ కుమార్, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిఘా కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రస్తుత కాలంలో జరుగుతున్న సంగతులను పరిశీస్తే పలు ప్రదేశాలలో బాంబుదాడులు,వ్యక్తిగత కక్ష్యలతో హత్యలు, వ్యక్తిగత, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం మరియు దొంగతనాలు, మహిళలపై అఘాయిత్యాలు చాలా అధికమయ్యాయని ఇటువంటివి అరికట్టడానికి వ్యాపారస్తులతో మంగళవారం పుంగనూరు రూలర్ సర్కిల్ ఇన్పెక్టర్ రాం భూపాల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం వార్తా పత్రికలలో, టీవి చానళ్ళలో అనేక రకమైన సంఘటనలు చూస్తున్నాము.వీటి లో కొన్ని వ్యక్తిగతమైతే,కొన్ని కక్ష్య పూరితం,మరికొన్ని ముఠాలకు అప్పగించడం. ఈ సంఘటనలను దృష్టిలో ఉంచుకొని వ్యక్తిగత భద్రత, ఆస్తి సంరక్షణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజా భద్రత అమలు చట్టం 2013 ను తీసుకొని వచ్చినది.ఈ చట్టం లో ఏదైనా షాపు గానీ, మాల్ గానీ,ఆరాధనా ప్రదేశము గానీ వందమంది కంటే ఎక్కువ మంది సందర్శించడం జరిగితే ఖచ్చితంగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలనే నిబంధనంగా ఉంచారు.కావున ఎలక్ట్రానిక్ నిఘా కోసం ఏర్పాటు చేసుకోవాలని,వాటి ద్వారా బ్యాక్ ఆఫ్ నిల్వ ఏర్పాటు చేసుకోవాలని , ఎటువంటి ఆపద వచ్చిన పోలీసు కంట్రోల్ నెంబర్ 100 ఫోన్ చేయాలని, ఏదైనా చట్టబద్ధమైన పనికి సంబంధించిన సమాచారాన్ని 9440900005 కు వాట్సప్ చేయాలని పుంగనూరు రూలర్ సర్కిల్ ఇన్పెక్టర్ రాం భూపాల్ తెల్పారు.ఈ కార్యక్రమం లో సిబ్బంది,వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ కృషి చేయాలని అసెంబ్లీ కన్వీనర్ గౌని వారి విజయ్ కుమార్ అన్నారు. బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు పెద్దపంజాణి మండల ప్రశిక్షణా కార్యక్రమం పెద్దపంజాణి మండల బిజెపి అధ్యక్షులు ప్రభాకర్ ఆధ్వర్యంలో బొమ్మరాజు పల్లె గ్రామంలోని శ్రీరాములు రెడ్డి నివాసంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన అసెంబ్లీ కన్వీనర్ గౌని వారి విజయ్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుండి దేశవ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నదని, ప్రతి బూత్ నుండి 200 సభ్యత్వాలను ఖచ్చితంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధిక సభ్యత్వాలు పొందిన పార్టీగా మరో మారు భారతీయ జనతా పార్టీ నిలవాలని సూచించారు. సభ్యత్వ నమోదు తో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ ఉమాపతి, మీడియా ఇంచార్జ్ హేమంత్, ఉపాధ్యక్షులు ఆర్.ప్రభాకర్, నాయకులు సుబ్రహ్మణ్యం, నవీన్ సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.





## గురుకుల పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్‌కు మోక్షం

**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడులోని డా. బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో గత మూడు నాలుగు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఆరో ప్లాంట్ ను వైస్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తన సొంత ఖర్చులతో ఆర్ ఓ ప్లాంట్‌ను రిపేరు చేసి శుభ్రమైన మంచినీటిని తమ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు అందచేయ గలిగినందుకు తమకు చాలా సంతోషం గా ఉందని విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థుల శ్రేయస్సును కోరుకునే వైస్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ లాంటివారు తమ కళాశాల ప్రిన్సిపాల్ అయితే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జోరుగా మైనర్లుకు మద్యం అమ్మకాలు

**రేణిగుంట, మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాల లోపు మద్యం ఇవ్వరు అని పేరుకే ఫోటోలు. కానీ అమ్మకాలు మాత్రం జోరుగా ఉంటాయి. రేణిగుంట పట్టణ పరిసర ప్రాంతంలో మైనర్లకు భారీగా మద్యం అమ్మకాలు జరుపుతున్నాయి. ఏడు గంటలకు వారపు సంత సమీపంలో ఉన్నటువంటి ప్రభుత్వం మద్యం దుకాణంలో స్థానికంగా ఉన్నావ్ ప్రైవేట్ కళాశాల విద్యార్థులు మద్యం కొనుగోలు చేసి తీసుకెళ్తున్న ఘటన సూర్య దినపత్రిక కెమెరా కంటి పడింది. గత కొద్దిరోజులుగా ఈమద్యం దుకాణం పై అక్రమ మద్యం అమ్మకాలు జరుపుతున్నాయి అని సర్వోత్తర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మైనర్ యువతకు అమ్మకాలు జరపకూడదని బహి రంగంగా గమనిక బోర్డులు పెట్టినప్పటికీ దుకాణంలో అమ్మకాలు జరిపే మద్యం అమ్మ కదారులు అటువంటి నిబంధనలను పట్టించు కోకుండా ఎదేచ్ఛగా పాఠశాల యూని ఫాంలో ఉన్న అమ్మకాలు జరుపుతున్నారు. ఇకనైనా సంబంధిత ఎక్సేంజ్ శాఖ అధికారులు చొరవ తీసుకొని ఇలా మైనర్లు అమ్మకాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక వాసులు కోరుతున్నారు.



# ప్రతి అర్జీని ఆన్లైన్ చేయండి - కమిషనర్

**తిరుపతి నగరపాలక సంస్థ, మేజర్‌న్యూస్:** మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు అందించే ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి, పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ సమావేశం మందిరంలో అన్ని విభాగాల అధికారులతో మీకోసం పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీని ఆన్లైన్ చేయాలన్నారు. వీలైనంత వరకు అర్జీదారుని సమస్యను పరిష్కరించేందుకు చూడాలని అన్నారు. కానీ పక్షంలో ఎందుకు పరిష్కారం కాలేదనే విషయాన్ని స్పష్టంగా వారికి తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వం పిజిఆర్ఎస్ పై ప్రత్యేక దృష్టి సారించిందని, సకాలంలో స్పందించి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలో పేర్కొన్న అంశంలోని ప్రాధాన్యతను బట్టి ఒక్కొక్క అర్జీకి ఒక్కొక్క సమయం ఉంటుందని, ఆ సమయంలోపు పరిష్కరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్ణీత గడువు దాటకూడదని, నిర్ణీత గడువు దాటితే చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా ఒకటికి, రెండుసార్లు చదివి అర్థం చేసుకోవాలని, ఏదైనా అదనపు సమాచారం అవసరమైతే అర్జీదారులని ఫోన్లో సంప్రదించి మాట్లాడాలన్నారు. కిందిస్థాయి సిబ్బందికి అప్పగించి ఏదో ఒక సమాధానం ఇస్తే మళ్లీ రీ ఓపెన్ పోతాయని దానికి సంబంధిత అధికారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అర్జీదారునితో పరిష్కార మార్గాన్ని చర్చించడం, ఎంత సమయం పడుతుందో తెలియజేయడం వంటివి చేయడం వలన ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అదనపు కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, రెవిన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, కె ఎల్ వర్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి.సి.పి. శ్రీనివాస రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోనేటి జలాలను అపవిత్రం చేస్తున్న మున్సిపాలిటీ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్ :** సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారుపోలూరులో ఉన్న శ్రీ అలఘు మల్లరి కృష్ణ స్వామి ఆలయానికి సంబంధించి అత్యంత పురాతనమైన పవిత్రమైన కోనేరులోని జలాలను మున్సిపాలిటీ వారు అపవిత్రం చేస్తున్నారు, కొత్త గా నిర్మించిన డ్రైనేజీ నిర్మాణం అసంపూర్తిగా నిర్మించి వదిలేయడంతో పాటు, ఆ కాలువ లోని మురికి నీరు నేరుగా కోనేరులోకి వెళ్లే విదంగా వదిలేయడంతో పవిత్రంగా భావించే కోనేటి లోని నీరు కాస్త కలుషితమై అపవిత్రంగా మారుతున్నాయి, టీటీడీలో విలీనమై ఉన్న శ్రీ అలఘు మల్లరి కృష్ణ స్వామి ఆలయంలో ,ప్రస్తుతం మహా సంప్రోక్షణ ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ఆలయానికి సంబంధించి కోనేటి లోని జలాలను ఇలా మురికి నీటితో అపవిత్రం చేయడం పట్ల మన్నారు పోలూరు వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.







# శివయ్య సేవలో ఆర్ఎస్ఎస్ నేత మురళీధర్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి. శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్య స్వామి దర్శనార్థం ఆర్ఎస్ఎస్ నేషనల్ హెడ్ ఆఫ్ సీమ సురక్ష డిపార్ట్మెంట్ మురళీధర్ జీ విచ్చేశారు. వారికి తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప స్వాగతం పలికారు. ఆలయ పిఆర్ఓ రవి దర్శనం ఏర్పాట్లను చేశారు. అనంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు బిజెపి జిల్లా అధ్యక్షులు డా.చంద్రప్ప స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎం ఎస్ ఎస్ సంఘటన మంత్రీ రంగ నాయకులు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు

**నాయుడుపేట అర్బన్, మేజర్ న్యూస్:** మంగళవారం నాయుడుపేట టౌన్ రాజగోపాలపురం నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ -పార్థసారధి దంపతులు కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం జరిగినది.



# చిత్తూరు ఎంపీకి ఘన స్వాగతం పలికిన పున్నాక సురేష్

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** రేణిగుంట విమానాశ్రయంలో ఢిల్లీ నుంచి తిరుపతి విచ్చేసిన ఎంపీదగ్గుమల్ల ప్రసాదరావు కి ఘనంగా స్వాగతం పలికిన మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పున్నాక సురేష్ ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావుకి పూల బొకే ఇచ్చి సాలువా తో సత్కరించారు.మాల మహానాడు సంబంధించి కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి సమస్యలు అతి త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీని కలిసిన వారిలో సోమశేఖర్, సునీల్ బాబు, అనిల్, ప్రసాద్ దళిత నాయకులు పాల్గొన్నారు.



# కృషి విజ్ఞాన కేంద్రం కుప్పం రైతులకు ఓ వరం

## - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గానికి కృషి విజ్ఞాన కేంద్రం రావడం కుప్పం రైతులకు వరం లాంటిదని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంబాపురం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ...రైతులకు ఆధునిక సేద్యంతో అధిక దిగుబడులు సాధించేందుకు కృషి విజ్ఞాన కేంద్రాన్ని కుప్పం రైతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకువచ్చారని, ఈ కేంద్రం ద్వారా నూతన పరికారాలతో వ్యవసాయాన్ని ఎలా చేయాలన్న దానిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కేంద్రీయ విద్యాలయాన్ని కుప్పంకు తీసుకొస్తున్నట్లు చెప్పారు. 2019లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కార్గో ఎయిర్పోర్ట్ కు స్థలాన్ని ఎంపిక చేసిందని అయితే గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఎయిర్పోర్ట్ అభివృద్ధికి ఒక ఇటుక కూడా వేయలేదని మండిపడ్డారు. అప్పట్లో కార్గో ఎయిర్పోర్ట్ కు 500 ఎకరాలను సేకరించామని, ఎన్డీఏ ప్రభుత్వంలో 1100 ఎకరాల్లో డొమెస్టిక్ ఎయిర్ పోర్ట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎయిర్పోర్ట్ రావడంతో పరిశ్రమలు వస్తాయని ఆ పరిశ్రమల్లో స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందన్నారు. కుప్పం నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువత కోసం 2 వేల ఎకరాలలో పరిశ్రమ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 500 ఎకరాల్లో మెగా ఫుడ్ పార్కు, 500 ఎకరాల్లో ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్ క్లస్టర్, మరో 500 ఎకరాల్లో స్పెషల్ ఎకనామిక్ జోన్, మిగిలిన 500 ఎకరాలు పలు పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడి ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేయనున్నట్లు చెప్పారు. 30 నుంచి 40 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కుప్పం నియోజకవర్గంను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని, ఆయన చేసే అభివృద్ధి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. జమీందారు కుటుంబంకులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎస్ మునిరత్నం, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, తహసీల్దార్ చిట్టిబాబు, ఎంపీడీవో సాయి లహరి, కుప్పం మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజలు, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రభుత్వం మద్యం షాపుల్లో పనిచేస్తున్న సిబ్బంది కుటుంబాలను ఆదుకోవాలి

**- కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సేల్స్ మాన్ సూపర్వైజర్, సెక్యూరిటీ గార్డ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ 2 నెలల జీతాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి జిల్లా కలెక్టర్ వారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు, యూనియర్ నాయకులు విజయ చక్రవర్తి, మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం ప్రభుత్వమే బ్రాందీ షాపులను నిర్వహించేది బ్రాందీ షాపులను నిర్వహించడానికి సేల్స్ మాన్ , సూపర్వైజర్,సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవడం జరిగింది గత 5 సంవత్సరాలుగా వారు విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఖజానానికి ఆదాయం రాబడుతు బ్రాందీ షాపుల్లో పనిచేస్తు దీనిపై ఆధారపడి ప్రభుత్వం ఇచ్చే నెలసరి సంపాదనతో వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు కొంతమేరకు చదువుకొని ఎలాంటి ఉద్యోగం రాక తమ కుటుంబాలను పోషించుకోవడానికి చివరకు బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్నారని . రాష్ట్రవ్యాప్తంగా బ్రాందీ ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో సుమారు 15 వేల మంది పనిచేస్తున్న సిబ్బందిపై ఆధారపడి జీవిస్తున్న వారు 15000 మంది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం క్రాంతి షాపులో పనిచేస్తున్న సిబ్బంది రైతులు కల్పిస్తామని అమలుకు నోచుకోలేదు నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు ప్రస్తుత అధికారులు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సిబ్బంది బాధలను అర్థం చేసుకొని దృక్పథంతో ఆలోచించి ఆలోచించి ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సేల్స్ మాన్ సూపర్వైజర్ సెక్యూరిటీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని పెండింగ్‌లో ఉన్న 2 నెలల జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు డివిజన్ పరిధిలోని రూరల్ పరిధిలోని విజయ చక్రవర్తి, అశోక్, ఉమాపతి, రాజా వెంకటేష్ తిరుమల ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుగుణమ్మను కలిసిన అలిపిరి సిఐ



తిరుపతి ప్రతినిధి మేజర్ న్యూస్ : ఇటీవల అలిపిరి పోలీస్ స్టేషన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన రామ్ కిషోర్ మంగళవారం తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ రామకిషోర్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, మునిశేఖర్ రాయల్, కరాటే చంద్ర మేడికుర్తి విశ్వనాథం, రాజారాం పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలి

**తిరుపతి మేజర్‌న్యూస్ :** విశ్వవిద్యాలయల పరిధిలోని కళాశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వాటి వల్ల జరిగే ప్రమాదాలను విద్యార్థులకు తెలిసే విధంగా అవగాహన సదస్సులు ర్యాలీలు చేపట్టాలని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మంగళవారం వీసీ చాంబర్‌లో ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు, సిడిసి డీన్, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపల్స్ "డ్రగ్స్ ఫ్రీ ఇండియా" పోస్టర్లును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి, రిజిస్ట్రార్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగం వల్ల మానసిక శారీరిక అనారోగ్యాలకు గురవుతారని, డ్రగ్స్ తీసుకున్న వారి అసహజ ప్రవర్తనలు సమాజంపై కోలుకోని తీవ్రమైన ప్రభావాలు చూపుతున్నాయన్నారు. వర్సిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్సు, యాజమాన్యాలు 29న వకృత్వ పోటీలు, 30న క్విజ్, 31న ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య చంద్రాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య దామోదరం, అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ హరికృష్ణ, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



## స్థానికుల కోరిక మేరకే పరిశ్రమలు ఏర్పాటు : జేసీ

**- బిర్లా కంపెనీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాబిప్రాయ వేదిక**

**- ముఖ్య అతిధులుగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే**

**- ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా ముందుకు పోతామన్నా బిర్లా**




**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** స్థానికులు కోరిక మేరకే పాలచ్చురు గ్రామంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ సుభం బన్సల్ అన్నారు.మండలంలోని పాలచ్చురు గ్రామం నందు బిర్లా కార్బన్ కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ సుభం బన్సల్, సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయ్ శ్రీ హాజరయ్యారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సుభం బన్సల్ మాట్లాడుతూ బిర్లా కార్బన్ ఏపీ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా ప్రజలకు ఏమైనా సమస్యలు వుంటే ముందుగానే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలియచేసారు.గ్రామంలో ఉన్న స్థానికులకే ఎక్కువ శాతం ఉద్యోగాలు కల్పించాలని కంపెనీ యాజమాన్యంకి ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే విజయ్ శ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత పరిశ్రమలు పరిగెత్తుకుంటూ వస్తున్నాయని తెలిపారు. గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువత ఈ చక్కని అవకాశంని వినియోగించుకోవాలని,ఇలాంటి గొప్ప గొప్ప కంపెనీలు మన ప్రాంతానికి రావడం శుభపరిణామం పేర్కొన్నారు.అనంతరం కార్యక్రమంలో భాగంగా ప్రజల యొక్క అభిప్రాయాలను కంపెనీ యాజమాన్యం సేకరించి గ్రామంలో ఎలాంటి విధమైన కాలుష్యం లేకుండా ప్రజలకు ఎలాంటి సమస్యలకు తలెత్తకుండా రానున్న రోజుల్లో ముందుకు పోతామని బిర్లా యాజమాన్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ అశోక్ కుమార్,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపి ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ ఎస్. ద్వారకానాద్ రెడ్డి,స్థానిక సర్పంచ్ పెళ్లూరు షర్మిల,బీజేపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కందమూడి శివకుమార్,మండల టీడీపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య,స్థానికులు పెళ్లకూరు అనిల్ కుమార్ రెడ్డి, అక్కరపల్లి మాధవ్ రెడ్డి, మద్దాల కిరణ్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విజ్ఞానగిరి పనులు పూర్తి చేయండి

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం విజ్ఞానగిరిపై చేపట్టిన ఆధునీకరణ పనులను త్వరగతిన పూర్తి చేయాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. ఆధునికరణ పనులు ఎందుకు నిలిపివేశారని శ్రీకాళహస్తికి తలమానికంగా ఉండేలా కుమారస్వామి ఆలయాన్ని తీర్చిదిద్దాలని వెంటనే పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పట్టణం నడిబొడ్డిలో ఉన్న కుమారు స్వామి నిలయమైన విజ్ఞానగిరి ఆధునీకరణను గత ధర్మకర్తల మండలి హయాంలో రెండు కోట్ల 90 లక్షలతో ఆధునీకరణ పనులను చేపట్టారు. ఆలయం ముఖ మండపాన్ని విస్తరించే పనులు, మెట్లు వెడల్పు చేయడం తదితర అభివృద్ధి పనులను చేపట్టారు. అయితే ఇటీవల ఆడికృతిక బ్రహ్మోత్సవాలు రావడంతో అధికారులు పనులు నిలిపివేశారు. ఎక్కడకక్కడ పనులు అర్ధాంతరంగా ఆగిపోయి ఉండడం ఈ పనులు ఎప్పటికీ పూర్తి చేస్తారో ప్రశ్నార్థకంగా మారింది. ఆడికృతిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయి మాసం గడుస్తున్న ఆధునికరణ పనులను చేపట్టి పూర్తి చేయకపోవడంపై శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జోక్యం చేసుకొని కుమారస్వామి ఆలయ ఆధునికరణ పనులను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీకాళహస్తికే తలమానికంగా ఉండే విజ్ఞానగిరిపై ఆధునిక సదుపాయాలు కోసం చేపట్టిన పనులు పూర్తి చేయించి, గార్డెన్ డెవలప్మెంట్ తదితర పనులను చేపట్టి విజ్ఞానగిరిని సుందర శోభితంగా తీర్చిదిద్దేలా ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధ ఆలయాలైన ఏడు గంగమ్మ గుడి, వరదరాజుల స్వామి గుడి, అర్ధనారీశ్వర స్వామి ఆలయం పనులను ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపి పూర్తి చేయించేలా చొరవ చూపాలన్నారు. అధికారులు అభివృద్ధి పనులపై ఎందుకు దృష్టి పెట్టడం లేదో ఎమ్మెల్యే ఒకసారి సమీక్షించి వెను వెంటనే పనుల్లో జాప్యం జరగకుండా పూర్తిచేసి రానున్న మహాశివరాత్రి నాటికి అనుబంధ ఆలయాలకు మహా కుంభాభిషేకలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.



## న్యాయ వాది నోటి మాట నిజం కాబోతుందా ?

**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరు పేట పట్టణ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ చెంగా ళ్ళమ్మ ఆలయ చెర్మెన్ గా దువ్వూరు బాలచంద్రారెడ్డి బహు చక్కగా బెంగాళ్ళమ్మ తిరునాళ్ళను విజయవంతంగ చేయడం అంతా ఆ చెంగాళమ్మ పరమేశ్వరి మహిమ అని అంతే కాకుండా ఆలయ శాస్వత చైర్మెన్ గా బాలచంద్రారెడ్డి ఉండాలని ఆ అమ్మ వారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధి బాగా చెందిందన్నారు ఈ మాటలు తిరునాళ్ళు అయిన తరువాత ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గెట్టు గెదర్ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రముఖ న్యాయ వాది తిరుమూరు సుదాకర్ రెడ్డి ఆనాడు మైక్ లో బహిరంగ మాట్లాడిన మాటలు దీంతో ఆయన నోటి మాటలు నిజం కాబోతుందా దీనికి అవును అనే చెప్పె రోజులు దగ్గర లోనె ఉన్నాయి. అనంతరం తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత వేనాటి వర్గం పార్టీ కార్యక్రమా లకు దూరంగ ఉండడంతో చెంగా ళ్ళ మ్మ పరమేశ్వరీ ఆలయం చైర్మెన్ గా తిరుమూరు సుదాకర్ రెడ్డి ఆశలు పెట్టుకున్న సంగతి అందరికి తెలిసిందే తరువాత మరో ప్రముఖ వ్యక్తి పేరు కూడ అప్పటిలో తెరపైకి వచ్చింది కాని నాకు ఎవరు పోటీ లేదు నేనె చైర్మి న్ అనుకున్న న్యాయవాదికి అనూహ్యంగ దువ్వూరు బాల చంద్రారెడ్డి సతీమణి శారదమ్మ పేరు తెరపైకి రావడంతో న్యాయ వాది నోట్లో వెలక్కాయ పడినట్లు అయింది అంతే కాకుండా గత ప్రభుత్వం లో 5 సం౹౹ మచ్చ లేని చైర్మెన్ గా పేరు తెచ్చుకున్న దువ్వూరు కుటుంబాన్ని తెలుగు దేశం పార్టీలోకి ఆహ్వానించి అనంతరం ముచ్చటగా మూడోసారి చైర్మన్ గా ఎన్నుకోవడం తో సూళ్లూరు పేట పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు కాని తెలుగు దేశం పార్టీలో కొందరికి మాత్రం మింగుడు పడటం లేదు ఇంత కాలం పార్టీ కోసం పని చేసిన వాళ్ళను వదిలేసి కొత్తగా పార్టీలో చేరె వారికి పదవులు ఇవ్వడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పద్మాపురం గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను జరుపుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయ నిర్వహణలో శ్రీకృష్ణుని చిత్రపటానికి పట్టాభిషేకం చేసి పురవీధుల్లో ఊరేగించారు అనంతరం గ్రామంలోని యువకులు బ్యాండ్ వాయిద్యాల నడుమ కోలాటాలతో స్వామివారిని పురవీధుల్లో ఊరేగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు అనంతరం భక్తులకు పద్మాపురం ప్రజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అంతకుముందు సుదర్శన హెూమం లక్ష్మీ హెూమం నారాయణ హెూమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కార్తీక్ పద్మాపురం గ్రామస్తులు, పద్మాపురం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఓపెన్ కరాటే పోటీల్లో అక్కాచెల్లిళ్ళుకు బహుమతులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** చెన్నై పొన్నేరిలో నిర్వహించిన ఇండియా ఓపెన్ కరాటే పోటీల్లో శ్రీకాళహస్తి పట్టణంనకు కరుణాకర్ గుప్తా కుమార్తెలు అయినా చాతుర్యాశ్రీ, మాధురిశ్రీ లు బహుమతులు ట్రోఫీలు సాధించారు. కరాటే పోటీలు నిర్వహకులు ఆర్. భాస్కరన్ చేతులు మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. కాగా కోట మాధుర్య శ్రీ ప్రధమ స్థానంలో చతుర్య శ్రీ తృతీయ స్థానంలో నిలిచారు. దీంతో ఆ విద్యార్థులను శ్రీకాళహస్తి కరాటే మాస్టర్ సంపత్ అభినందించ్చారు.

## పాండూర్ హైస్కూల్‌కు గ్యాస్ పొయ్యి వితరణ



వరదయ్య పాలెం మేజర్ న్యూస్: జనసేన మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో హై స్కూల్ నందు చదువుచున్న విద్యార్థుల కు అవసరమైన వంట గ్యాస్ పొయ్యి ను ప్రధానోపాధ్యాయురాలు విమలకు అందజేశారు. వరదయ్యపాలెం మండల జనసేన అధ్యక్షులు చిరంజీవి యాదవ్. ఉపాధ్యక్షుడు తులసి రామ్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పరుశు రాం లు ప్రధానోపాధ్యాయురాలు విమల విజ్ఞప్తి మేరకు మంగళవారం ఉదయం పాండూరు హైస్కూల్‌కు విద్యార్థులకు వంట చేయుటకు అవసరమైన గ్యాస్ పొయ్యి అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా 5000 విలువ గల గ్యాస్ పొయ్యిను అందజేసిన తమ గొప్ప మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్ - నగదు స్వాధీనం



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్ :** జూదం ఆడుతున్న ముగ్గురుని అరెస్టు చేసి వారి వద్ద నుండి 5100 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు పెద్దపంజాణి ఎస్ఐ సహదేవి తెలిపారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు గడ్డూరు సమీపంలోని చెరువు కట్ట వద్ద సుబ్రహ్మణ్యం, మునిరాజ, చంగప్ప, చంద్ర,సురేష్, రాజేష్ లు నగదుతో పేకాట ఆడుతుండగా ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి సుబ్రహ్మణ్యం, మునిరాజ, చంగప్పలను అదుపులోకి తీసుకొని వీరి వద్ద నుండి నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. మిగతా ముగ్గురు పరారైనట్లు,ఈ మేరకు కేసు నమోదు చేసి చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నేడు విడత సామాజిక తనిఖీ నిర్వహణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండలంలో 18వ విడత సామాజిక తనిఖీ నిర్వహణ 1-4-2023 నుండి31-3-2024 వరకు సంబంధించి బహిరంగ సమావేశం శ్రీ శక్తి, ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు జరుగు బహిరంగ సభకు హాజరు కావలసినదిగా కోరారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని జరుగు తున్న తెలుగు భాషోత్సవాలు సందర్భంగా మంగళ వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, కమ్మ కండ్రిగలో విద్యార్థులకు “తెలుగు భాష ప్రాధాన్యత” అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వహించిన సదస్సుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె వాగ్దేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు భాష తేనె కన్నా తీయ్యనైనదని ఇలాంటి మధురమైన తెలుగు భాషను విశ్వవ్యాపితం చేయాలన్నారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్ ప్రసంగిస్తూ భాషా నైపుణ్యాలపై పటుత్వం పెంపొందించుకోవాలని, మాతృభాషలో పటుత్వం సాధించినప్పుడే ఇతర భాషలు నేర్చుకోవడం సౌలభ్యమవుతుందని పేర్కొన్నారు. తెలుగు భాష మీద మమకారం పెంచుకోవాలని నిర్దేశించారు. చివరగా వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు. విజేతలకు ఆగస్టు 29 న తెలుగు భాష దినోత్సవం రోజున ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్టు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు విశ్వనాథం,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## - జిల్లా అదనపు జడ్జి శ్రీనివాస్ నాయక్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 14 వతేదీ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని ఈ అవకాశాన్ని కక్షి దారులు ఉపయోగించుకోవాలని శ్రీకాళహస్తి అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీస్ అథారిటీ ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 14 వతేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కక్షి దారులు వివిధ శాఖల అధికారులు ఉపయోగించుకోవాలని శ్రీకాళహస్తి అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, అడిషనల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ పాల్గొన్నారు. జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ లు మాట్లాడుతూ అన్ని శాఖల సహకారంతో రాబోయే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని తెలిపారు. లోక్ అదాలత్ అనేది ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాలలో ఒకటి. ఇది న్యాయ స్థానంలో లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్లో ఉన్న వివాదాలు. కేసులు సామరస్యంగా పరిష్కరించుకొని రాజీ చేసుకునే వేదిక. ఈ చట్టం ప్రకారం లోక్ అదాలత్ ఇచ్చే అవార్డు నిర్ణయం సివిల్ కోర్ట్ యొక్క డిక్రీగా పరిగణించబడుతుంది. ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.

# యస్వీయూలో “డ్రగ్స్ ఫ్రీ ఇండియా” పోస్టర్లు ఆవిష్కరణ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** డ్రగ్స్, ధూమపానం, మద్యపానం తదితరాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో వర్సిటీ ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు,



సి డి సి డీన్, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపల్స్ చేతుల మీదుగా “డ్రగ్స్ ఫ్రీ ఇండియా” పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి, రిజిస్ట్రార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలలో డ్రగ్స్, మద్యపానం, ధూమపానం వంటి వాటిపై అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహించబోతున్నట్లు వారు తెలిపారు. మాదక ద్రవ్యాలు తీసుకున్న వారిపై మానసిక ,శారీరిక అనారోగ్యాలతో పాటు, అసహజ ప్రవర్తనలు కలిగి సమాజంపై కోలుకోని తీవ్రమైన ప్రభావాలు చూపుతున్నాయి అన్నారు. దీనిపై వర్సిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 29న వకృత్వ పోటీలు, 30న క్విజ్, 31 న ర్యాలీలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య చంద్రాయుడు, ,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య దామోదరం, అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్సు పాల్గొన్నారు.

## నైపుణ్యతతో అభివృద్ధి సాధ్యం




**తిరుపతి, మేజర్ న్యూస్:** మహిళలు తమకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్యతతో అభివృద్ధి సాధ్యమవుతుందని, తద్వారా కుటుంబం అభివృద్ధి చెందినందుకు దోహదపడుతుందని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విజ్డమ్ క్లబ్ ప్రెసిడెంట్, ఉయ్ సపోర్ట్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహసున్నిసా బేగం తెలిపారు. కట్టక్రింద పల్లి లో మంగళవారం మహిళా వికాస్ ట్రైనింగ్ సెంటర్-నాస్‌లోని మహిళలకు సమయపాలనపై ప్రేరణాత్మక సదస్సు నిర్వహించారు. ఈ శిక్షణలో మహిళలు లక్ష్యంలో సాధన చేయడం ద్వారా అభివృద్ధి చెందుతారని తెలిపారు. ప్రతి మహిళ తన నైపుణ్యతను పెంచుకొని అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. అనంతరం టైలరింగ్ ఇన్‌స్ట్రక్టర్ సుజాత, జె ఎస్ ఎస్ ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్ ద్వారా మహిళలకు ట్రైనింగ్ మెటీరియల్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ మహిళలు, నాస్ సంస్థ సిబ్బంది లావణ్య, శివశ్రీ, అరుణ, చందన, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సభ్యురాలు ఎన్.చంద్రకళ పాల్గొన్నారు.

# భాజాపా సభ్యత్వ నమోదుపై సన్నాహక సమావేశం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం కొత్తగుంటలో భాజాపా మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన ఆ పార్టీ సభ్యత్వ నమోదుపై సన్నాహక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 31 నాటికి దేశ వ్యాప్తంగా భాజపా కార్యకర్తలందరికి సభ్యత్వం రద్దు అవుతుందని,సెప్టెంబర్ ఒకటో తారీకు మొట్ట మొదటగా ప్రధాని నరేంద్ర మోడీ,రెండో తేదీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరీశ్వరి కొత్తగా సభ్యత్వం తీసుకుంటారని ఆరోజు నుంచి దేశవ్యాప్తంగా సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ప్రతి బూత్ నుండి 200 మంది సభ్యులతో సభ్యత్వ నమోదు చేసేలా పని చేయాలన్నారు. దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది భాజపా సభ్యత్వం తీసుకునేలా పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయించడం జరిగింది. ప్రతి కార్యకర్త, నాయకులు సభ్యత్వ నమోదు ప్రక్రియలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు వెంకటసుబ్బారెడ్డి , గోపాల్ రెడ్డి, పత్రి రమణయ్య, మాజీ జడ్పిటిసిలు వంకా రమణయ్య,మేనకూరు రామయ్య, సుంకర అల్లయ్య, పసుపులేటి మనీ,మాకాని మునిబాబు, పల్లం వెంకటయ్య, పేట నరేష్ రెడ్డి , ఏంబేటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం కోర్స్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరణ

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రభావతి దేవి



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ప్రైవేటు నర్సింగ్ కళాశాలలో ఏఎన్ఎం కోర్స్ ట్రైనింగ్ “కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ప్రభావతి దేవి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత: స్రీ అభ్యర్థులై ఉండి, ఇంటర్మీడియట్ పాస్ అయి ఏ గ్రూప్ గ్రూపు వారైనా అర్హులు వయస్సు 30 సంవత్సరములు వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ వారికి 5 సంవత్సరములు సడలింపు కలదన్నారు. అప్లికేషన్ కొరకు వెబ్సైట్ నందు డౌన్లోడ్ చేసుకుని 50 రూపాయల డిడి కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విజయవాడ, పేరుతో తీసుకొని సెప్టెంబరు 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ చిత్తూరు నందు సమర్పించవలసినదిగా తెలిపారు.

## ట్యూషన్ పీజ్ చెల్లింపుకు ఈ నెల 31 ఆఖరు

పుత్తూరు, మేజర్ న్యూస్: అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదివే విద్యార్తులు ట్యూషన్ పీజ్ చెల్లింపుకు ఈ నెల 31 ఆఖరు తేదీ అని పుత్తూరు స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ నరసింహులు తెలిపారు. ఇతర వివరాలకు 9515401088,7382929641 నెంబర్ లను చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

## రేణిగుంట మీదుగా తిరుపతికి బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలి



**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా పుత్తూరు మండలంలోని ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజలు, కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో పుత్తూరు ఆర్టిసి డిపో మేనేజర్ ప్రశాంతికి వినతి పత్రంను బుధవారం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి ఆర్. వెంకటేష్ మాట్లాడుతూ పుత్తూరు పట్టణం నుంచి ప్రయాణికులు రేణిగుంట రైల్వేటేషన్‌కు, శ్రీకాళహస్తి దేవస్థానానికి వెళ్లేవారు, అదేవిధంగా కాలేజీ విద్యార్థులు వారి వారి నివాసాలకు, ప్రయాణం చేయడానికి పల్లె వెలుగు బస్సులను ప్రజలకు, ఉద్యోగస్తులకు, విద్యార్థులకు ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ని కోరారు. స్పందించిన డిపో మేనేజర్ బుధవారం నుంచి రేణిగుంట మీదుగా పుత్తూరు డిపో నుంచి బస్సును తిరుపతికి నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి భాస్కర్ యాక్షన్ భాష, రాము, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు గిట్టుబాటు ధర అందిస్తాం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పాడి రైతులకు సరైన గిట్టుబాటు ధరను అందించనున్నట్లు ఏరియా కోఆర్డినేటర్ కుమార్ రాజా అన్నారు. మంగళవారం మండలంలోని శ్రీజ మహిళా ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కొండకిందపల్లి బిఎం సి పరిధిలోని కురివి కుప్పం గ్రామంలో పాలక్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ బోనస్ మరియు బోనస్కు సంబంధించిన స్త్రీలు పాలకాన్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ ద్వారా రైతులకు సరైన రేట్లను అందించడం జరుగుతుందన్నారు. 2023, 2024 సంవత్సరానికి గాను బోనస్ అందించడం జరిగిందన్నారు. పాల క్యాన్లతోపాటు మొక్కజొన్నలు ఉచితంగా రైతులకు అందించడం జరిగిందన్నారు. రైతులకు మినరల్ మిక్చర్, కాలుష్యం క్యాన్లను అందించి వాటి ఉపయోగాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణారెడ్డి, మహిళా రైతులు పాల్గొన్నారు

## 1 నుంచి బిజెపి సభ్యత్వ నమోదు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశంను మండల అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమం ప్రధాన అజెండా: 2024 సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి బిజెపి సభ్యత్వ నమోదులు చేయుటకు శ్రీ నడింపల్లి యువరాజు సూచనలు ఇవ్వగా, రాజేంద్ర ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా వ్యవహరించారు. కార్యకర్తలు వివిధ మోర్చాల సభ్యులు శక్తి కేంద్ర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## మూడవ రోజు టీసీఎల్ క్రీడా టోర్నమెంట్



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం టీసీఎల్ గవర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ మూడవరోజు టోర్నమెంట్ ప్రారంభించడానికి యమహా షోరూం అధినేత సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా విచ్చేసారని క్రీడాకారులను దృష్టిలో పెట్టుకొని వారికి క్యాప్స్ స్పాన్సర్ చేశారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, సెక్రెటరీ యమహా సుబ్రహ్మణ్యం, పిటి కరిముల్లా, ఎంపైర్స్ విజయ్ కుమార్ ,టి ఆర్ మనీ, దయాకర్ ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సహజ వాయువు వినియోగ భాగస్వామిగా

# ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ




**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** భారతదేశంలోని ప్రముఖ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అయిన ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ తిరుపతి, శ్రీ సిటీ యొక్క ఇంధన అవసరాలను పునరావిష్కరించటంలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తిస్తూ సమగ్ర గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్ ను అభివృద్ధి చేయటం ప్రారంభించింది అని అన్నారు. స్తానిక తిరుమల బైపాస్ రోడ్డు లో ఉన్న ఓ ప్రైవేట్ హొటల్లో మీడియాతో మాట్లాడుతూ తిరుపతి పారిశ్రామిక,వాణిజ్య మరియు నివాస రంగాలకు ఆధారపడతగిన తక్కువ ఖర్చుతో కూడిన, పర్యావరణ అనుకూల సహజ వాయువు ఆత్మాభ్యలను అందించడమే ఈ ప్రాజెక్ట్ యొక్క లక్ష్యం. ఇటీవల జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు అని తెలిపారు.శ్రీ సిటీ,తిరుపతి ఆంధ్రప్రదేశ్ యొక్క సుస్థిర అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ నిబద్ధతను తెలియపరుస్తుంది అని తెలిపారు.ఈ భాగస్వామ్యం పై ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ అభిలేష్ గుప్తా మాట్లాడుతూ పారిశ్రామిక మరియు వాణిజ్య సంస్థలకు నమ్మకమైన ఇంధన పరిష్కారాన్ని అందించే సహజ వాయువు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి శ్రీ సిటీ,తిరుపతి భాగస్వామ్యం చేసుకోవటానికి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు.గౌతమ్ ఆనంద్ రీజినల్ హెడ్ – ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ నెల్లూరు, చిత్తూరు,తిరుపతి, వైయస్సార్ జిల్లా, కడప,అన్నమయ్య అనంతపురం తో సహా ఆంధ్రప్రదేశ్‌లోని 7 జిల్లాల్లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేస్తోంది. అని అన్నారు. మేము ఇప్పటికే 3 లైవ్ ఎల్ సి ఎన్ జి స్టేషన్‌లతో సహా 56 సిఎన్జి స్టేషన్‌లను ప్రారంభించాము అని,పరిశ్రమలు తమ నివాసితుల జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి అని తెలిపారు.సమాజం యొక్క స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది అని అన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో రూరల్ స్టార్టప్ పిచ్ పోటీలు

### - వైస్ చైర్మన్ సునీల్ రాజ్




**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఇండియా ధాన్, రూరల్ స్టార్టప్ పిచ్ పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల వైస్ చైర్మన్ సునీల్ రాజ్ తెలిపారు. మంగళవారం ఆయన ఈ పోటీల నిర్వహణపై మాట్లాడారు..అంతర్జాతీయ స్టార్టప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇండియా దాన్, రూరల్ స్టార్టప్ పిచ్ పోటీలు నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో పోటీలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన పోటీలకు ఆతిథ్యం కల్పించడం తమ కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ఆగష్టు 26 న పోటీలు ప్రారంభించి సెప్టెంబర్ 13 న ప్రాంతీయ పోటీలు నిర్వహిస్తారన్నారు. విజేతలు సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 4 వరకు అంకురా స్టార్టప్ బస్సు యాత్రలో పాల్గొనే అవకాశం ఉందన్నారు ఆసక్తి కలిగిన వారు సంప్రదించాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ బాబు, ఆర్ డి డైరెక్టర్, హెచ్ఓడి డాక్టర్ కోదండ రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్, హెచ్ఓడిలు గణేష్, డాక్టర్ శేఖర్, ఈవెంట్ లో ఆర్డినేటర్లు డాక్టర్ అజయ్, డాక్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో శ్రీకాళహస్తి విద్యార్థులకు మెడల్స్




కరాటిలో బహుమతి పొందిన విద్యార్థులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ ఆదివారం కర్ణాటక ఇంటర్నేషనల్ రాష్ట్రం శివామోగ్గా పట్టణం నెహ్యూర్ ఇండోర్ స్టడియంలో ఘనంగా నిర్వహించారు. కరాటే ఛాంపియన్‌షిప్ టోర్న మెంట్ శివామోగ్గా సిటీ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు వినోద్ ఆధ్వర్యంలో జరిగింది. కరాటే ఛాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో శ్రీకాళహస్తి చెందిన సింహపురి కరాటే అకాడమీ కోచ్ కే ధనుష్ ఆధ్వర్యంలో 5 మెడల్స్ సంపాదించారు. ఎం ప్రఖ్యాత 25 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ గెలుపొందింది. అలాగే 35 కేజీల క్లారీస్ కేజీల గోల్డ్ మెడల్ , 28 కేజీల నమస్వీ గోల్డ్ మెడల్ 27కేజీల కుశాంత్కుమార్ సిల్వర్ మెడల్, 21 కేజీల విభాగంలో తన్వి శ్రీ సిల్వర్ మెడల్ గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు గ్రాండ్ మాస్టర్ పిఎర్రే మౌర్లే ఫ్రమ్ యూఎస్ఏ మీదుగా మెడల్స్ అందజేశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులను అభినందనలు తెలియజేసి మరిన్ని మెడల్స్ గెలుపొందాలని ఆకాంక్షించారు. సింహపురి కరాటి అకాడమీ ఆధ్వర్యంలో ఎక్కడ పోటీల్లో పాల్గొన్న కచ్చితంగా విద్యార్థులు మెడల్స్ గెలుపొందుతున్నారు. శ్రీకాళహస్తి మండలానికి కాకుండా చిత్తూరు జిల్లాకే సింహపురి కరాటి అకాడమీ విద్యార్థులు మంచి పేరు తీసుకొస్తున్నారని అక్కడున్న ప్రజలు కొనియాడుతున్నారు. అలాగే కోచ్ ధనుష్ ఆధ్వర్యంలో విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకొస్తున్నారని వారి తల్లిదండ్రులు చెబుతున్నారు. మన విద్యార్థులు రాష్ట్రంలో కాకుండా దేశంలోనే అన్ని పోటీల్లో పాల్గొని మంచి మెడల్స్ సంపాదించాలని పలువురు కోరారు.

## 1 నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 1వ నుంచి భారతీయ జనతా పార్టీ సభ్యత్వం నమోదుకు శ్రీకారం చుట్టినట్లు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అజయ్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు ఉన్న సభ్యత్వాలను రద్దుచేసి ప్రతి ఒక్కరు కొత్త సభ్యత్వం తీసుకునే విధంగా పార్టీ ఆదేశాలతో కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ మేరకు మంగళవారం బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ అసెంబ్లీ కన్వీర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సభ్యత్వ నమోదుపై పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బిజెపి పార్టీ అని గుర్తు చేశారు. కేంద్ర కమిటీ సూచనల మేరకు పాత సభ్యత్వాలన్ని రద్దుచేసి సెప్టెంబర్ 1 నుంచి నాయకులు కార్యకర్తలు నూతన సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్, బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీహర్రావు, జనార్ధన్ రెడ్డి, విజయ్ కుమార్, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, బాల, భాస్కర్ రెడ్డి, బాబు, కవిత పాల్గొన్నారు.





## ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఆర్ఎంపి, పిఎంపి, క్లినిక్‌లు

**– శ్రీనివాస క్లినిక్ సీజ్ – పిఎంపి, ఆర్ఎంపి క్లినిక్‌ల తనిఖీ**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న శ్రీనివాస క్లినిక్ ను సీజ్ చేసినట్లు యూపి ఎస్‌సి పాతపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రజలు కూడా ఎంబీబీఎస్ డాక్టర్ల వద్దనే చికిత్సలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఎవరైనా ఆర్ఎంపి, పి.ఎం.పి డాక్టర్లు ఫస్ట్ సైడ్ మాత్రమే చేయాలి. ఎవరైనా ప్రజలు వస్తే వారికి సెలైన్లు పెట్టకూడదన్నారు. అలా ఎవరైనా నిర్వహిస్తే వారిపై చట్టపరమైన పోలీసు కేసు జైలుకెళ్లడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బుధవారం డిఎంహెచ్ఓ ప్రభావతి దేవి పట్టణం లో పర్యటిస్తారు. పట్టణంలో ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు క్లినిక్లు ఎంతమంది నిర్వహిస్తున్నారనేది లిస్ట్ తయారు చేస్తున్నారన్నారు. పిఎంపి, ఆర్ఎంపి డాక్టర్ల వద్దకు ప్రజలు వెళ్లి మీ ఆరోగ్యం పాడు చేసుకోవద్దని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సబ్ యూనిట్ అధికారి జయశంకర్, ఏఎన్ఎంలు సుజాత, సుమిత్ర, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి రోజు రికార్డు డాన్సులు నిషేధం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పండుగ రోజు నిర్వహించే సామూహిక నిమజ్జనం మహోత్సవంలో మండపాల వద్ద రికార్డింగ్ డాన్సులు, సినిమా పాటలు నిషేధించామని, అలా కాదని నిర్వహిస్తే ఆ మండాపాల నిర్వాహకులదే పూర్తి బాధ్యతని శ్రీవినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం తిరుమల బైపాస్ రోడ్డులోని లోటాస్ గ్రాండ్ హోటల్లో వినాయక మహోత్సవ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వినాయక చవితి పండుగ రోజున ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. అలాగే రానున్న రోజుల్లో కమిటీ చేయవలసిన పనులు, ఏర్పాట్లపై చర్చించారు. పర్యావరణ రహితమైన మట్టి గణపతిలను ఏర్పాటుచేసి హిందువులు ఐక్యతను చాటే విధంగా పూజిద్దాం అన్నారు. అశ్లీలమైన నృత్యాలు, రికార్డు డ్యాన్సులు ప్రోత్సహించే వారిని దూరంగా పెట్టాలని, ఆదర్శవంతమైన పండుగల జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 31న స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కమిటీ కేంద్ర కార్యాలయన్ని ప్రారంభిస్తామని తెలిపారు. గత 23 సంవత్సరాలుగా క్రమశిక్షణతో రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా చవితి వేడుకలు చేస్తున్నామని, ఇందుకు అధికారులు అందించిన సహాయ సహకారాలు మరువలేన్నారు. వినాయక సాగర్ కబ్జాల నుంచి కాపాడుకోవడమే కాకుండా ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి స్మార్ట్ సిటీ నిధులతో అభివృద్ధి చేసేందుకు వెనుక కమిటీ కృషి ఉందని గుర్తు చేశారు. అలాగే వినాయక సాగర్ మధ్యలో



భారీ నాట్య గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించడమే లక్ష్యంగా రానున్న రోజుల్లో అందరూ కలిసి కృషి చేయాలని కమిటీ తీర్మానించారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, గౌరవ సభ్యులు మాంగాటి గోపాల్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి, ఊకా విజయ్ కుమార్, కార్పొరేటర్ ఆర్.సి మునికృష్ణ, పొన్నాల చంద్ర, వెంకటేష్, గుండాల గోపీనాథ్, కరాటే శ్రీనివాస్, చన్నం నవీన్, పరదాల మణి, ఎంవీఎస్ మణి, బాల భాస్కర్, కృష్ణయ్య, గల్లా సురేష్, హేమ కిరణ్, క్రికెట్ విజయ్, వేణుగోపాల్ నాయుడు, మల్ల కుప్పం శేఖర్, వంశీ, సాకం ప్రభాకర్, మునిరత్నం, సుబ్రహ్మణ్యం సదాశివయ్య, ఆనంద్, మణికంఠ వాసు, గోపి ప్రసాద్, మణి రెడ్డి బాబు, రోషన్, ప్రణీత్, కే.చెంగారెడ్డి పాల్గొన్నారు.

## నాయకులు కార్యకర్తలు ఐక్యమత్యంతో మండల అభివృద్ధి కృషి : ఎమ్మెల్యే థామస్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నాయకులు కార్యకర్తలు అభిమానులు ఐకమత్యంతో పని చేస్తే మండల అభివృద్ధికి కృషిచేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటి నగరం మండలం వెలుగు సమైక్య కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ లతా బాలాజీ అధ్యక్షతన నిర్వహించారు. మొదట మండలంలో రైతులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి వ్యవసాయ శాఖ అధికారి హేమలత తెలిపారు. మండలంలో రైతు భరోసా కేంద్రంలో సిబ్బంది కొరత ఉన్నారని వెంటనే ప్రభుత్వం భర్తీ చేయాలన్నారు. రైతులు కావాల్సిన ఎరువులు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. మండలంలో 44 చౌక దుకాణాలు ఉన్నాయని ప్రభుత్వం అందిస్తున్న చక్కెర బియ్యం కార్డు కలిగిన ప్రతి ఒక్కరు వినియోగించుకుంటున్నారని డిటి లీలావతి తెలిపారు. గోపిశెట్టిపల్లి పంచాయతిలో నాయుడు చెరువు ఆక్రమణలకు గురైందని వెంటనే సర్వే నిర్వహించి ఆక్రమణ తొలగించాలని సర్పంచ్ కరుణశ్రీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవడంతో వెంటనే ఆశ్రమం తొలగించాలని తాసిల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు.




ఉపాధి హామీ పథకం కింద చెరువులు కుంటలు, పశువుల బాట, సర్వే నిర్వహించాలన్నారు. కృష్ణాపురం జలాశయంను ఆధునికరించడానికి జైక జపాన్ బృందం 31 కోట్ల 80 లక్షలు మంజూరు చేసిందన దాంట్లో 25 కోట్ల 86 లక్షలు అంచనా జరిగింది. దాంట్లో మాత్రమే కొంత వరకు పనులు చేసి బిల్లులు రాకపోవడంతో పనులు ఆగిపోయిందని నీటిపారుదల శాఖ ఏఈ నాయక్ తెలిపారు. ఎమ్మెల్యే థామస్ అల్లాగుంట గ్రామంలో స్మశానాలు, రోడ్లులు లేకుండా ఇబ్బంది పడుతున్నారని రెవెన్యూ అధికారులు స్పందించి స్మశానాలు సర్వే నిర్వహించి వాటి కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలన్నారు. మండలానికి రెండు కోట్ల 37 లక్షలు 36 లక్షలు పద్మ సరస్సు కాలనీకి రోడ్ ఏర్పాటు చేయుటకు నిధులు మంజూరు చేశామన్నారు, అదేవిధంగా మురికి కాలువలు నిర్మాణానికి 27 లక్షలు, పచ్చికాపలం సీసీ రోడ్డు 49 లక్షలు, డ్రైనేజ్ కి 46 లక్షలు, ఆర్ కే వి బి పేట మురికి కాలువల నిర్మాణానికి 10 లక్షలు పెద్ద హరిజనవాడ జడ్పీ నిధులతో ఐదు లక్షలు, ఎంపీపీ నిధులు అమ్మపల్లి స్మశానం అభివృద్ధి చేయడానికి 16 లక్షలు మంజూరు చేయమన్నారు. అదేవిధంగా పది రోజుల్లో నాలుగు కోట్ల 26 లక్షలతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుంది అన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూమి గుర్తిస్తే పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సమస్యల మీది నమస్కారం మాది దాదాపు 800 మంది అర్జీలు వచ్చాయని, వాటిని కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీపతి తాసిల్దార్ గుణవతి, మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్, వైద్యాధికారి గోపీనాథ్, ఏవో హేమలత సీఐ హనుమంతప్ప, ఎస్సై శివ శంకర్ మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎంపిటీసీలు ఉపాధ్యక్షులు మనమ్మ, కార్తీక్ రెడ్డి మండల్ కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కమిషనర్

**తిరుపతి నగరపాలక సంస్థ, మేజర్‌న్యూస్:** నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నగరంలోని గురువారెడ్డి సమాధుల సమీపంలో గల మస్టర్ గది వద్ద ముఖ ఆధారిత హాజరును పరిశీలించారు. ఆలస్యంగా విధులకు హాజరయ్యే వారిపై చర్యలు తీసుకోవాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. అనంతరం నగరంలోని వైఎస్ఆర్ మార్గం, లక్ష్మీపురం కూడలి, ఎయిర్ బైపాస్ రోడ్డు, ఎం.ఆర్. పల్లి పోలీస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో పారిశుద్య పనులను పరిశీలించారు. నగరంలో ఎక్కడా చెత్త వేయకుండా చూడాలని అన్నారు. నగరంలో రోడ్లపైన, కాలువల్లో చెత్త వేసేవారిని గుర్తించి అపరాధ రుసుము విధించాలని అన్నారు. ఖాళీ స్థలాల్లో ఉన్న చెత్త తొలగించాలని యజమానులకు నోటీసులు ఇచ్చినా తొలగించని వారిని మరోమారు హెచ్చరించాలని అన్నారు. అప్పటికి వారు స్పందించకపోతే మీరే తొలగించి అపరాధ రుసుము విధించి, వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగు కాలువల్లో వ్యర్థాల తొలగింపు పనులు త్వర్గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్ వెంట సువరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డి.ఈ. సంజయ్ కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిసిపి శ్రీనివాసులు రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, టౌన్ ప్లానింగ్ సెక్రటరీ లు, తదితరులు ఉన్నారు.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా గోకులాష్టమి ఆస్థానం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం గోకులాష్టమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. శ్రీవేంకటేశ్వర స్వామిని సాక్షాత్తు ద్వాపర యుగపురుషుడైన శ్రీకృష్ణునిగా భావించి ఆస్థానం నిర్వహిస్తారు. రాత్రి 8 గంటలకు శ్రీ ఉగ్రశ్రీనివాస మూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామి వారికి ఏకాంత తిరుమంజనం నిర్వహించారు. అనంతరం ద్వాదశారాధనం చేపట్టారు. శ్రీకృష్ణ స్వామివారిని బంగారు సర్వభూపాల వాహనంపై వేంచేపు చేసి ప్రబంధగోష్ఠి, పురాణ పఠనం చేపట్టారు. కాగా ఆగస్టు 28న తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో ఉట్లను కొడుతూ స్వామివార్లకు ఆనందాన్ని చేకూర్చుతారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న సుప్రీమ్ కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని సుప్రీమ్ కోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.

## గన్ మిస్‌ఫైర్‌తోనే ఎన్ఆర్ఐ సురేష్‌బాబు మృతి

**నాయుడుపేటరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని మేనకూరు గ్రామానికి చెందిన డాక్టర్ సురేష్ బాబు అమెరికాలో మృతి చెందిన విషయం తెలిసినదే. సురేష్ బాబు చనిపోడం ఎన్నో అనుమానాలు వచ్చాయి. రమేష్ గన్ ప్రాక్టీస్‌కు వెళ్లేందుకు శుక్రవరం సాయంత్రం తన ఇంటి వద్ద తుపాకీని క్లీన్ చేశాడు. ఈ క్రమంలో గన్ మిస్‌ఫైర్ కావడంతో బుల్లెట్ తన శరీరంలోకి దూసుకెళ్లి చనిపోయాడు. ఆయనను ఎవరో కాల్చి చంపారనడం అవాస్తవమని ఎన్ఆర్ఐ శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10 కంప్యూటర్లు వితరణ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న కుమార్‌స్వామి రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు జి.దశరథ రెడ్డి చే రూ.2.50 లక్షల విలువతో 10.కంప్యూటర్ల వితరణ వి కోటకు చెందిన అమ్మాక్ట్ సహకార సేవా సంస్థ సీఈఓ దశరథ రెడ్డి 10 కంప్యూటర్లను వితరణ చేసినట్లుగా కళాశాల ప్రధానాచార్యులు.స్వరూప అన్నారు. విద్యార్థులలో నైపుణ్యభివృది కొరకు కంప్యూటర్లు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రిన్సిపాల్ పి. స్వరూప అభిప్రాయపడ్డారు. అధ్యాపక బృందంతో కలిసి కంప్యూటర్ల కొరకు దశరథ రెడ్డికి మే నెలలోనే వినతిపత్రం సమర్పించినట్లు ఆమె తెలిపారు దశరథ రెడ్డి కళాశాల విన్నపం నకు స్పందించి సుమారు 2,50,000 విలువ కలిగిన కంప్యూటర్ల ను ఇవ్వడం పట్ల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు పలువురు పుర ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది ఆయనను సన్మానించారు.

## ఆరోగ్యం పెంచే క్రీడలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** జాతీయ క్రీడదినోత్సవం పురష్కరించుకుని మంగళవారం డీ.ఎం పురం పాఠశాలలో క్రీడలు నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి హెచ్.ఎం సరస్వతి క్రీడలను ప్రారంభించారు. మానసిక ఉత్సాహం తో పాటు ఆరోగ్యాన్ని పెంచేవి క్రీడలని వ్యాయామ ఉపాధ్యాయులు తిరుమల రాజు తెలిపారు.జూనియర్,సీనియర్ బాలురు,బాలికల విభాగాల్లో కబడ్డీ, వాలీ బాల్, మ్యూజికల్ చైర్స్, త్రో బాల్, హాండ్ బాల్, ఖోఖోలను నిర్వహించి ప్రథమ ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు విద్యార్థులకు మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేయనున్నట్లు హెచ్.ఎం తెలిపారు.కార్యక్రమం లో ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుమతీ, సుబ్రమణ్యం రెడ్డి, చిన్నయ్య చెట్టి, వెంకటరమణయ్య, రాములు, రంజిత్ కుమార్, తిరుమల రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొల్లాగుంట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల వేషధారణ

27సీటీఆర్05



కార్వేటినగరం, మేజర్ న్యూస్: మండలంలోని కొల్లాగుంట ప్రాథమికోన్నత పాఠశాలలో కృష్ణాష్టమి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు హరిప్రసాద్, వినాయక, లీల, దీప, లత, గీత, కదిరివేలు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## లాడ్జి యజమానులను హెచ్చరించిన సిఐ



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా సూళ్లూరు పేట మున్సి పాలటి పరిధిలో ఉన్న మరియు జాతీయ రహదారి ప్రక్కన ఉన్న లాడ్జీ యజమానులతో సూళ్లూరు పేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి కృష్ణ ' ఎస్సై బ్రహ్మ నాయుడు మంగళ వారం స్థానిక పోలీస్ స్టేషన్లో సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ లాడ్జిలు నిర్వహించే ప్రతి ఒక్కరు ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరగ కుండా చూసుకోవాలన్నారు అంతే కాకుండా ఇల్లీగల వ్యాపారాలు నిర్వహించిన వారిపై చర్యలు తప్పదని హెచ్చరించారు అదేవిదంగ లాడ్జిలకు వచ్చే వారి యొక్క ఆదార్‌కార్డు పోన్ నెంబరు అడ్రసు తప్పని సరిగా తీసుకుని రికార్డులో నమోదు చేయాల న్నారు పట్టణ ంలో అక్రమ వ్యాపారాలకు పాల్పడు తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని అన్నారు.

## మినీ గురుకులంలో జన్మాష్టమి వేడుకలు



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు రెండవ పట్టణం లోని మినీ గురుకులం లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా కృష్ణ సేవాసమితి వ్యవస్థాప అధ్యక్షుడు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ పాల్గొని శ్రీ కృష్ణ పరమాత్మ విశిష్టతను గురించి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపటినుండీ నిర్దిష్టమైన ప్రణాళిక ఏర్పరచుకొని కష్టంగా ఉన్నప్పటికీ ఇష్టంగా చదివి భవిష్యత్తులో మీరందరూ కూడా ఉన్నత స్థితికి రావాలని ఆకాక్షించారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి 16 మంది విద్యార్థునులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునులు మరియు విద్యార్థునులు పాల్గొన్నారు.

## సమస్యలను అవలీలగా పరిష్కరిస్తున్న తహశీల్దార్

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని తహశీల్దార్ కార్యాలయానికి అనునిత్యం తమ సమస్యలను చెప్పుకోవడానికి వస్తుంటారు. ఐతే చౌడేపల్లి తహశీల్దార్ హనుమంతునాయక్ సమస్యల పై వచ్చిన వారిని కూర్చొబెటుకుని, వారి సమస్య ను క్షుణ్ణంగా విని,దానికి సంబందించిన పత్రాలను ఆధారాలతో సహా పరిశీలించి వారికి తగున్యాయం చేయాలని సిబ్బందిని ఆదేశించడం జరిగుతుంది. సమస్యల కోసం వచ్చిన వారు గతంలో ఉన్న తాహాశిల్దార్లు ఇంతక్షుణ్ణంగా విన్న దాఖలా లేదని వారు వాపోయారు.

# ఘనంగా ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి నృత్యోత్సవాలు



**తిరుపతి మేజర్ న్యూస్:** సిటిజన్ వెల్ఫేర్ ఫోరం ఫ్రైడ్ ఇండియన్ కల్చరల్ సీఈఓ డాక్టర్ కోలా వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రెండు రోజులు పాటు జరిగిన నృత్య సంబరాలు, అంతర్జాతీయ స్థాయి పురస్కారోత్సవం ఘనంగా ముగిశాయి. మంగళవారం శ్రీవెంకటేశ్వర నృత్య కళాక్షేత్రం నృత్య గురువులు యోగానంద వాసు, హేమమాలిని వాసు, నటరాజ నృత్యాలయ కళానిలయం నృత్య గురువులు భూపతి గౌడ్, శివ లలిత భరతనాట్యం కళాక్షేత్రం నృత్య గురువులు పిండి మల్లిక, నిత్య నృత్యారాధన డాన్స్ స్కూల్ హరి ప్రసాద్ రావు, కీర్తి డాన్స్ అకాడమీ గురువులు వేంపల్లి హసీనా, అప్సర నాట్యాలయ భరతనాట్యం డాన్స్ గురువులు మేఘనా గాలి, శివ డాన్స్ అకాడమీ మూవీ కొరియోగ్రాఫర్ పెనిగలపాటి శివ, శ్రీపరమేశ్వర నృత్య కళ్యాణం గంట శిరీష రాజశేఖర్ గౌడ్, ఇందుమతి నాట్యాలయం ప్రయాగ నాట్యపదని సరస్వతి లలితాంబ కలక్షత్రం గురువులు శ్రీహిత నేతృత్వంలో అంతర్జాతీయ స్థాయి పురస్కారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. తిరుమల నాదనీరాజనంలో అర్హులైన కళాకారులకు తప్పకుండా అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి నృత్య సంబరాలు అంతర్జాతీయ స్థాయి పురస్కారోత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి అవార్డు వరల్డ్ ఫేమస్ కూచిపూడి నట్యచార్య వేదాంతం రాదేశ్యామ్, ప్రభావతి రిటైర్డ్ ఎస్వీ మ్యూజిక్ డాన్స్ కాలేజ్, దేవేంద్ర పిల్లాయి రిటైర్డ్ భరతనాట్యం ఎస్వీ కాలేజ్ మ్యూజిక్, పసుమర్తి శేషుబాబు యక్షజ్ఞ కాంటేరవ సంగీత గురువులు పాల్గొన్నారు.

# పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థులకు అభినందన

**తిరుపతి మేజర్ న్యూస్:** శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం నిర్వహించిన వివిధ పోటీల్లో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు మంగళవారం గెలుపొందిన విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.భువనేశ్వరి అభినందించారు. ఇస్కాన్ లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం,



చర్చాగోష్టి విజేతలు పి.భారతి, కే.కావ్య, బి.సాయిమహిత, కే. భువనేశ్వరి, వి.భవిత, లావణ్య, ఎస్. అక్షయ, పి. వంశిక, ఆర్ తనూజ, ఆర్ చందు, వి పావని, జీ. మానస, బి మౌనిష, ఎం.మాయశ్రీ, కే.మోహిత, ఏం. హరిత, ఎం. సంజన, టీ.మునిసరిత లు ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎందరో అవతారమూర్తుల గురించి పురాణాలు మనకు వివరించాయని, అందరిలో ప్రత్యేక విలక్షణమూర్తి శ్రీకృష్ణుడన్నారు. ఆయన బాల్యం లీల మాధుర్యానికి ఆటపట్టని, ఆయన బోధించిన భగవద్గీత పరమాద్భుతమని చెప్పారు. అద్భుతమైన భావానికి ప్రాణం పోస్తే అది కృష్ణుడిని, అలాంటి శ్రీకృష్ణుని పైన వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం మొదలైన పోటీలలు నిర్వహించిన ఇస్కాన్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్కృత అధ్యాపకులు భవాని ప్రసాద్, హాస్టల్ వార్డెన్ డా.స్నేహలత పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై శ్రీలంక రైతుల అధ్యయనం

**శాంతిపురం మేజర్ న్యూస్:** మంగళవారం శాంతిపురం మండలం, అబకలదొడ్డి పంచాయతీ, జంగాలపల్లి గ్రామంలో రైతు సత్యనారాయణ గారి పొలంలో చేస్తున్న, సమీకృత వ్యవసాయ పంటలను శ్రీలంక నుండి వచ్చిన రైతులు పరిశీలించారు. మామిడి తోటలో వేసుకున్న 18 రకాల పి.ఎం.డి.ఎస్ మోడల్, మునగ తోటలో



వేసుకున్న అంతర పంటలు వేరుశనగ, ఆకుకూరలు, కూరగాయలు మరియు వరి మడిలో కాలిబాటలు పద్ధతులు. ఇంటి ఆవరణలో 365 రోజుల పెరటి తోటను పరిశీలించారు.ఎరువులు ఘన, ద్రవ జీవామృతం మరియు కషాయాలు తయారు చేసి, ఉపయోగించడం రైతు సత్యనారాయణ వివరించారు. చిత్తూరు జిల్లాలో సాగుతున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అధ్యయనం చేసిన అక్కడి రైతులు ఇది ఖర్చు తక్కువ అని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల ఆరోగ్యంతో పాటు భూసారం కూడా పెరుగుతుందని తెలిపారు. తాము కూడా ఈ వ్యవసాయం చేస్తామని శ్రీలంక రైతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ వాసు, సీనియర్ లీడ్ చంద్రశేఖర్, సీనియర్ కన్సల్టెంట్ సురేందర్ రెడ్డి, డాక్టర్ పుష్ప, ఎన్ ఎఫ్ ఏ గురు ప్రసాద్, ఎన్ ఎఫ్ ఎం టి షఫీ మరియు మండలంలోని ఏ.పీ. సీ.ఎన్.ఎఫ్ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**గుడిపాల, మేనేజర్ న్యూస్:** వైదేహి సూపర్ స్పెషాలిటీ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గుడిపాల మండల కేంద్రంలో మండి కృష్ణాపురం గ్రామంలో నిర్వహించారు. హెల్త్ కోఆర్డినేటర్ లోకేష్ రాయల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 105 మంది ఓపి ద్వారా వైద్య పరీక్షలు చేయించుకున్నారు . ఈ కార్యక్రమంలో వైదేహి సూపర్ స్పెషాలిటీ అయితే బృందం పాల్గొని పలు రకాల పరీక్షలను నిర్వహించారు. క్యాన్సర్, గుండె ,కిడ్నీ ,బీపీ, షుగర్, పలు రకాల సమస్యలు బాధపడుతున్న వారందరూ తమ వైద్యం శిబిరం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తామని డాక్టర్ మోహిత్ తెలిపారు. మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఏవైనా పెద్ద పెద్ద సమస్యలు ఉంటే బెంగళూరు వైదేహి హాస్పిటల్ నందు చికిత్స కల్పిస్తామని డాక్టర్లు తెలిపారు. ప్లాస్టిక్ సర్జరీ అవసరం ఉన్నవారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహిత్, కర్ణ, స్రవంతి, సముద్ర ,స్టాఫ్ నర్స్ నికిత, ఈసీజీ టెక్నీషియన్ ప్రతీక విజయ్, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుడిపాల మండల ప్రెసిడెంట్ రూపు కుమార్, సుధీర్, మండి కృష్ణాపురం యూత్ ప్రెసిడెంట్ నరసింహ, బాలు, ఉదయ్, అరుణ్, నవీన్, రామచంద్రారెడ్డి, ప్రసాద్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, బిజెపి మండల ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, ఆశా వర్కర్ రూబియా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం లో 30న ఉద్యోగ మేళా

**తిరుపతి మేజర్ న్యూస్ :** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎంప్లాయ్మెంట్ కార్యాలయం మోడల్ కెరీర్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 30న ఉద్యోగ మేళాను నిర్వహించనున్నట్లు ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ బ్యూరో డిప్యూటీ చీఫ్ టి. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి నుంచి డిగ్రీ విద్యార్హత గల అభ్యర్థులు వారి విద్యార్హత గల ధ్రువపత్రాలతో ఎంప్లాయిమెంట్ కార్యాలయానికి ఉదయం 10 గంటలలోపు చేరుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9533889902, 7989810194 ను సంప్రదించాలని కోరారు.